[illegible] ధత
(ప్ర[illegible]కటను 4-0-0. 2-0)
సంస్కృతము [illegible] శ్రీనాథుని
వా గీశ్వరరావు గారి [illegible] తెలుగు
లోకాత్పర్య విశేషార్థ వివరణములు గల
400 పుటల గ్రంథము. గీతాధ్యయనము
చేయువారికి [illegible] ఉపయుక్తమైనది.
మ్యాజిక్ [illegible] గ్రంథమాల,
[illegible] — జి. టి. మదరాసు

ఆంధ్రపత్రిక

317762

ఉ బ్బ స మ
ఉబ్బసమునకు [illegible]
డాక్టర్ [illegible] గోల్డుస్టీన్ చే తయారైన
పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్
ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు మంచి
మందును వేసినిన వెంటనే ఆయాసము ఉప
మించును. అన్ని మందుషాపులలోనుదొరుకును.
6 బొన్నులు వీసా 1-4 బ 3-12-0
ది కెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్
సూర్యారావుపేట - కెజవాడ. (సౌత్ ఇండియా)

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 351 TUESDAY, 29th MARCH 1949 వెల ఒకఅణా. { Founder: K. Nageswara Rao

"అడవులకలపప్రజలకుసిలువవేడ"

జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమ నివేదిక సమాప్తి

త్వరలో కాంగ్రెసు అధ్యక్షునికి, భారత ప్రభుత్వమునకు సమర్పింపబడును

న్యూఢిల్లీ, మార్చి 27: పండిట్ నెహ్రూ అధ్యక్షతక్రింద అఖిల భారత జాతీయ కాంగ్రెస్‌చే నియమించబడిన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమ నిర్ణయసంఘం (నేషనల్ ప్లానింగ్ కమిటీ) కర్తవ్యం సమాప్తి అయినందువల్ల ఇప్పుడు రద్దు పరచబడింది.

ఈ కమిటీ నివేదిక త్వరలో కాంగ్రెస్ అధ్యక్షులకు, ఒక నకలు భారత ప్రభుత్వమునకు పంపబడుచున్నది.

నిన్న కమిటీ తుది సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నివేదిక, దాని అనుబంధములు ఆమోదించబడినవి. 29 ఉపసంఘములు తయారుచేసిన నివేదిక 26 సంపుటములుగా ప్రచురించబడినవి.

నిన్నటి సమావేశమునకు ఈ క్రింది వారు హాజరైనారు: అధ్యక్షులు పండిట్ నెహ్రూ, సమావేశకర్త ప్రొఫెసర్ కె. టి. షా, సభ్యులు డా॥ జె. సి. ఘోష్, డా॥ వి. ఎస్. దూబే, ప్రొఫెసర్ ఏ. కె. షా.

సమాలోచనంతరం కమిటీ ఈ క్రింది పత్రికాప్రకటన చేయుచున్నది.

"జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమ నిర్ణయసంఘం తుది సమావేశం మార్చి 26 న తేదీని కాన్సిల్ భవనంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతక్రింద సమావేశమైనది. 1938 సంవత్సరాంతంలో ఈ కమిటీ పని ప్రారంభించినది."

"జాతీయ జీవనానికీ, ఆర్థిక క్షేమానికీ సంబంధించిన సర్వవిధ సమస్యలను గురించి ఈ కమిటీ సమగ్రమైన ఒక ప్రశ్నావళిని ప్రచురించి 29 ఉపసంఘాలను నియమించి ప్రతి ఉపసంఘానికీ దేశంలోని నిపుణులైన విజ్ఞాన శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ఆర్థిక శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ప్రజానాయకుల సలహాలను వారి కిచ్చింది."

"కమిటీ తన ఆశయాలేవో స్పష్టంగా నిర్వచించుకున్నది. ఉపసంఘాలు అనుసరించడానికి స్థూలంగా కొన్ని మూల సూత్రాలను ఆదేశించింది.

"ఉపసంఘాలు వెంటనే కర్తవ్యాని కుపక్రమించినవి. ఒక్కొక్కటి తమ నివేదికలను అందచేస్తూ ఉండగా కమిటీ వెన్వెంటనే చర్చిస్తూ వచ్చింది.

"అయితే యుద్ధం, ఇతర రాజకీయ సంఘటనలవల్ల కమిటీపనికి ప్రతిబంధకం కలిగింది. 1940 లో అగస్టుకుని అరెస్టుతో పని పూర్తిగా నిలిచిపోయింది. 1946 ఆగస్టులో తాత్కాలిక ప్రభుత్వం నిర్మాణం కాగానే, తిరిగి పని ప్రారంభమయింది. ఉపసంఘాల నివేదికలు క్రమంగా ప్రచురించింది. మధ్యలో అంతరాయాలు కలిగినప్పటికీ, నివేదికల్లో మార్పులు కలగలేదు. అవన్నియూ నేషనల్ ప్లానింగ్ కమిటీ ప్రచురణలుగా వరుసగా ప్రచురించబడినవి.

"ఇవి ఇప్పుడు 26 సంపుటాలల్లో ప్రచురింపబడినవి. నివేదికలు ఈ క్రింది విషయాలకు సంబంధించినవి

"భారీ పరిశ్రమలు, రసాయనిక పరిశ్రమలు, జవుళ్ళు, వస్త్రకం, బొగ్గు, విద్యుచ్ఛక్తి, సక్రమ ఆర్థిక వ్యవస్థలో స్త్రీల స్థానం, గ్రామ్య ఆర్థికవ్యవస్థ, వాణిజ్యం, కార్మికసమస్య, నదీయానం, వ్యవసాయమునకు నీటిపదుపాయం, పశుసంపకం, చేపల పరిశ్రమ, తోటల పెంపకం, గృహనిర్మాణం, విద్య, రవాణాసౌకర్యములు, ఇంజనీరింగు పరిశ్రమలు, సైన్సు లేబరేటరీలకు కావలసిన పరికరాల పరిశ్రమలు, గనుల పరిశ్రమ, ధూపసారం, ఆకులు, భీమా, వ్యవసాయపు అనుకరణములు, వ్యవసాయ కార్మికులు, కార్మికభీమా, గ్రామ్య కుటీర పరిశ్రమలు, పారిశ్రామిక ఆర్థిక విధానము, పంటలు, ద్రవ్యము, బాంకింగ్, దేశ ఆర్థికవ్యవస్థ, రైల్వే,

2 వ పేజీ చూడుడు

ట్రాన్సు జోర్డానుకు అదనపు ప్రాంతములు

అప్పగించ ఇరాక్ సమ్మతింపు

బెలూవీవు, మార్చి 27 శుక్రవారం, నాబ్లూస్, జెనిన్ అను మూడు ఊళ్ళ మధ్య నున్న త్రికోణాకారంగల ప్రాంతమును, ఇరాక్ ప్రభుత్వము ట్రాన్సు జోర్డానుప్రభుత్వమునకు అప్పగించనున్నది. అరబ్బులకు యూదులకు మధ్య యుద్ధము ఏ ప్రాంతంలో విరమింపబడవలెనో యిదివరకు నిర్ధారణ చేయబడెను. కాని పైకెప్పిన త్రికోణాకార ప్రాంతం యుద్ధ విరమణ మరతుగల ప్రాంతంలో చేరియుండలేదు. అందువల్ల ఈ ప్రాంతము అరబ్బుల రాజ్యమందున్న ప్రాంతమగుటవల్ల ఈ పశ్చిమ అరబ్బీప్రాంత పరిహార్దు నిర్ణయము లో కొంత మార్పు జరుగవలసియున్నది. ఇజ్రాయేలు ప్రభుత్వమునకు ట్రాన్సు జోర్డాను ప్రభుత్వమునకు రోడ్సు దీవిలో జరిగెడి సంప్రదింపులవల్ల అరబ్బుల పశ్చిమప్రాంత పరిహార్దులో కొంత మార్పు జరుగగలదు. పరిహార్దు గీతను మార్పుచేయుటకై సంప్రతింపులను సాగించుటకు ట్రాన్సు జోర్డాను సమ్మతించినందువల్ల కొత్త పరిహార్దుగీతను ఆమోదించుటకు ఇజ్రాయేలు ప్రభుత్వము సిద్ధమగుగానున్నదని తెలియుచున్నది. ఇజ్రాయేలుకు ట్రాన్సుజోర్డానుకు మధ్యనున్న యుద్ధవిరామ పరిహార్దు గీత వెంట యిరువైపులను సేనలను తగ్గించవలెను. కనుక ఆకాబాప్రదేశాన్ని బ్రిటిష్ సేనలు కూడా తగ్గించవలసి యుండునని ఇజ్రాయేలుసైనిక ప్రతినిధి యొకడు పేర్కొనుచున్నట్లు పరవబడెను.

పండిత జవహరిలాలు నెహ్రూగారి సందేశము

మైసూరులో అంతర్జాతీయ అటవీ పోషణదారు వినియోగ మహాసభ

మైసూరు, మార్చి 28: ఆసియాకు పసిఫిక్కు రాజ్యాలకు సంబంధించిన అంతర్జాతీయఅటవీపోషణదారువినియోగదార్ల మహాసభ నేడు మైసూరులో సమావేశమైనది. ఈ సభను ఉపక్రమించవలసినదిగా పండిత జవహరిలాలు నెహ్రూ గారిని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థయొక్క డైరెక్టరు జనరలు కోరెను. కాని వారి ఆహ్వానమును అనుసరించి రాజాలనందుకు చింతించుచు భారత ప్రధాని నెహ్రూగారు ఆ సభకు యీ క్రింది రీతిగా తమ సందేశమును పంపిరి.



"అడవుల సంరక్షణ అభివృద్ధికి సంబంధించిన సమస్యలకు నాకు చాలా శ్రద్ధావక్తులుకలవు. ప్రాచ్యదేశాలప్రజలకు, ముఖ్యంగాను ప్రపంచమంతటికిగూడ అటవీరక్షణాభివృద్ధి చాలా ముఖ్యమైనది. ఇండియా పార్లమెంటుసభలో నేను హాజరుగానుండుట అగత్యమైనందున మీ ఆహ్వానమును అనుసరించి నేను రాజాలనందుకు చాలా చింతించుచున్నాను."

అందుకు సంబంధించిన సమస్యలు మన ప్రజ్ఞను పరీక్షించునట్టివై యున్నవి. ఈ ప్రపంచము ఇంతకంటే ఆవాసయోగ్యము కావలెనంటే అడవుల అభివృద్ధి సమస్యలను మనము పరిష్కరించవలసి యున్నది. ఈ సమస్యలు అన్నిదేశాలకు ఒక్కతీరుగానే వర్తించును. అడవుల దోపిడి వినియోగములో ప్రాచ్యరాజ్యాలలోని ప్రజ్ఞావంతుల అనుభవజ్ఞాన విశేషములను మరచుటకున్నూ అట్టి అటవీ శాస్త్రప్రవీణులను ఒక్కచోట సమావేశపరచుటకున్నూ యీ మహాసభ అక్కరకు రాగలదు. అటవీ వేత్తలు సౌభ్రాతృత్వమును వృద్ధిచేసి యీ సభలో పాల్గొనెడి రాజ్యాలు వారి అన్యోన్య భావమును పెంపొందించుటకు ఈసభ ఉపకరించగలదు. ఈసభ జయప్రదముగా కొనసాగవలెనని కోరుచున్నాను.

మద్రాసు కాంగ్రెసు శాసనసభపక్ష నాయకుని ఎన్నికసమస్య

శ్రీరంగాగారిద్వారా ఢిల్లీవర్గాలు పరిష్కారవిధానం సూచిస్తున్నవా?

విజయవాడ, మార్చి 28 మదరాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక సందర్భములో, క్రియన్, జి. శ్రీరంగాగారు, ఢిల్లీలోని కాంగ్రెసు అధిష్ఠానవర్గాలవారిసద్దుమించి ఒక పరిష్కార విధానమును తెచ్చినట్లు తెలియుచున్నది. అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులైన శ్రీరంగాగారు నేడుదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడవచ్చిరి. నేడుదయం విమానములో చెన్నపట్నం వెళ్లిరి. ఆంధ్రపత్రిక విలేఖరితో శ్రీరంగాగారు ప్రసంగించుచూ ఇట్లు చెప్పిరి. "ఇన్ని సంవత్సరాలుగా నేను మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక విషయంలో జోక్యం చేసుకొనుట లేదు కాని ఈ సంవత్సరం జోక్యం చేసుకొనవలసి వచ్చుచున్నది."

పార్టీనాయకుని ఎన్నిక విషయమై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాలవారు ఏదైన పరిష్కారమార్గమును సూచించుచున్నారా అనీ, అట్టి దేదైనా వారు చెన్నపట్నంవెళ్లి మైవారి తరఫున ప్రతిపాదించనున్నారా అనీ విలేఖరి ప్రశ్నించగా మంత్రి తాము చెప్పిన దానికంటే అధిక మేమియూ ఇప్పుడు తెలప జాలరని సమాధాన మిచ్చిరి.

శ్రీరంగాగారు పార్టీ నాయకుని ఎన్నిక పూర్తి అనుకరకూ చెన్నపట్నంలోనే ఉండెదరు.

శ్రీయం. కె. వి. రెడ్డిగారు నేడుదయం మెయిలులో మద్రాసునుంచి ఇక్కడికి వచ్చి, తిరిగి శ్రీరంగాగారితోనూ, శ్రీ ఓలిలరెడ్డిగారితోనూ, కలిసి విమానములో చెన్నపట్నం వెళ్లిరి. అక్కడ పరిస్థితిని వారు రంగాగారికి పూర్తిగా విన్నవించిరి.

పార్టీనాయకుని ఎన్నిక సందర్భములో పలువురు కాంగ్రెస్ నాయకులు విజయవాడనుంచి ఒకలుదేరి చెన్నపట్నం వెళ్లుచున్నారు.

శాసన సభ కాంగ్రెసు పార్టీసమావేశము

చెన్నపట్నం, మార్చి 28 ప్రధాని రామస్వామిరెడ్డి యూరు కోరినమీదట, మద్రాసు శాసన సభ కాంగ్రెసు పార్టీ ప్రిలిమినరీ సభ ఒకటి మంగళవారము సాయంకాలము రాజాజీహాలులో జరుగును. అసలు సభ ఇదివరలో నిర్ణయించినట్లే 31 న జరుగును.

కామన్వెల్తు సమావేశం

మంగళవారం నెహ్రూప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28 భారత ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూగారు, ఏప్రిల్‌లో లండన్‌లో జరుగనున్న కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశమును గురించి పార్లమెంటులో రేపు ఒక ప్రకటన చేసెదరు అని విదేశ వ్యవహారాలశాఖ సహాయమంత్రి డా॥ బి. వి. కేస్కార్ గారు హౌస్. బి కామన్సుగా రడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పిరి

బౌద్ధాచార్యుల భౌతికావశేషం

పాట్నా, మార్చి 27. బుద్ధభగవానుని ప్రధానశిష్యులు సరిపుత్త, మహా మొగ్గలాన అనువారి భౌతికావశేషములను ఇక్కడ వారమదినములుంచిసన్మానించినఅనంతరం నేడు తిరిగి కలకత్తాకు తీసుకొనిపోబడినవి. బ్రైవ్వేస్టీమనులో వానికి సైనికాభివాదమొసగబడినది. ఇరవయ్యొక్క మార్లు ఫిరంగులు మ్రోగినవి. ఇక్కడ అస్థికావశేషములకు లక్షలాది ప్రజలు దర్శించిరి. అపుణ్యపురుషుల జన్మస్థానమైన రాజగిరికి కూడా అవి తీసుకొనిపోబడినవి రాజగిరివాసులు 1000 రూ. మహాబోధి సంఘమునకు విరాళమిచ్చిరి.

నౌకానిర్మాణానికి కంపెనీల స్థాపింప భారతప్రభుత్వ యత్నం

అయిదారు సంవత్సరాలలో 20 లక్షల టన్నుల వరకుపెరగవచ్చునని వాణిజ్యకార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27: "భారతీయ నౌకలను అభివృద్ధి చేయడానికి గాను, ప్రభుత్వం కొన్ని క్రొత్త కంపెనీలను త్వరలో స్థాపించనున్నది. ఈ సంస్థలో ప్రభుత్వం తను కొంత డబ్బు పెట్టుబడి పెట్టి ఇతర స్వాతంత్ర పరిశ్రమదారులను భాగస్వాములుగా చేర్చుకుంటుంది. ఇందులో మొదటిసంస్థ వెంటనే స్థాపింపబడుతున్నది. ఆ సంస్థకుగాను అప్పుడే రెండు నౌకలు ఖరీదు చెయ్యటం జరిగింది." అని కేంద్రప్రభుత్వ వాణిజ్యశాఖా కార్యదర్శి సి. సి. దేశాయ్‌గారు నేడు ఆలిండియా రేడియోలో ప్రకటించారు.

"అయిదారు సంవత్సరాలలో 20 లక్షల టన్నుల పరిణామంవరకూ, మన నౌకలు విస్తృతం కావలసివున్నయ్. ఈ అవధిని అందుకోటానికి స్థానిక కంపెనీలకు ప్రభుత్వం యెంతో సహాయం చేస్తున్నది అవసరమైన వైదేశిక చలామణులు, అవకాశాన్నికూడా కలుగచేస్తున్నది. కావలసిన రకం నౌకలను ఖరీదు చెయ్యటానికి విదేశరాయబారులసహాయాన్నికూడా ఇస్తున్నది ఇందుమూలంగా ఇప్పటికి 2 లక్షల టన్నుల పరిమాణంవరకూ యుద్ధానంతరం నౌకలు పెరిగినాయి.

"లోగడ సింహళం, బర్మా, మొదలైన పరిహార్దు ప్రాంతములకు మాత్రమే యీ నౌకలు వెళ్లేవి. ఇప్పుడు ప్రథమ దఫాగా దూరదేశాలకు కూడా నడుస్తున్నై. ఇతర వ్యాపారసంస్థలను ఈ రంగంలోకి రప్పించటానికి ప్రభుత్వం తగిన సహాయంచేసి ప్రోత్సహించవలసిన అవసరం వుంది.

గంగానదిలో విమాన పతనము

కలకత్తావద్ద సంఘటన జనరల్ చౌదరి సోదరుని మరణము

కలకత్తా, మార్చి 27: మేజర్ జనరల్ చౌదరిగారి కనిష్ఠ సోదరుడు, వింగ్ కమాండర్ హేమ చౌదరిగారున్నూ, కలకత్తాలో ప్రచురణ శాఖాధికారి జె. డబ్ల్లియు. తామ్సనుగారున్నూ నేడు విమానం కూలిపోయి మరణించారు.

"చిప్ మంక్" రకం, ఇద్దరు కూర్చునే ఈ చిన్న విమానంలో విరిద్దరూ పెరక్ పూర్ విమాన కేంద్రంనుంచి బయలుదేరారు హేమ చౌదరిగారే స్వయంగా విమానం నడుపుతున్నారు. కాని కొద్దిసేపట్లోనే ఇంజను చెడిపోయి XXనంగంగి, నవాబ్‌గంజి ఘట్టంద్గిర గంగానదిలో కూలిపోయింది. 40 నిమిషాలపాటు నదిలో వెతికి యిరువురి కళేబరాలనూ పైకితీశారు. విమానాన్నికూడా పైకి లాగారు. హేమచౌదరిగారి వయస్సు 33 సంవత్సరాలు. లోగడ యుద్ధంలో సైన్యంలో పనిచేసి యిటీవలనే ఉద్యోగం చాలించుకున్నారు.

తామ్సనుగారి వయస్సు 29; కమాండర్ చౌదరిగారివద్ద శిక్షణపొందుతున్నారు.

భాషారాష్ట్ర విభజన అత్యవసరము

డా॥ ప్రఫుల్ల ఘోష్ ఉద్ఘాటన

కలకత్తా, మార్చి 27: "మెట్రిక్యులేషన్ వరకు, లేదా ప్రాథమిక విద్య సమాప్తియగు వరకు ఒక రాష్ట్రము ఇతర రాష్ట్రముల విద్యార్థుల పై తమ భాషను బలవంతముగా నంటగట్టరాదు. భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనము అత్యవసరము" అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డా॥ ప్రఫుల్ల చంద్రఘోష్‌గారు నిన్న కలకత్తా పార్సి యువజన సమితి యాజమాన్యమున జరిగిన సభలో నుపన్యసించుచు ప్రకటించిరి.

అనాదినుండియు భారతదేశముభిన్నత్వములో ఏకత్వము చూచుచుండెనని ప్రఫుల్ల చంద్రుడు చెప్పుచు ఐక్యతపేర అందరిని ఒకతాడుపై పోతపోయుటహానికరమనిరి.

భారతదేశ సంస్థలన్నిటిలోను మేటియైన కాంగ్రెసు మహాసభలలోనికి కుళ్లు, దౌర్బల్యము ప్రవేశించుట తనకు ఆవేదన కలిగించెనని ఘోష్‌గారు చెప్పుచు భారతదేశము స్వశక్తివల్ల స్వాతంత్ర్యము సాధించియుండినయెడల యిట్టికుళ్లు, దౌర్బల్యము సంస్థలోనికి బహుశః ప్రవేశించియుండెడివి కావనిరి. సంస్థనుండి ఈ కుళ్లును తొలగించవలెనని ప్రజలు, ఒకానొకసమయమున కాంగ్రెస్ వ్యవహారములు విషయమై పూర్ణముగా సంతృప్తులై యుండిన ప్రజలు పట్టుబట్టవలెననిరి.

భారతదేశ జనసామాన్యమునకు వర్తకులపై విశ్వాసము క్రమేపీ నశించుచున్నదని, వర్తకులు యితరులను పీడించువారని, న్యాయముగా ప్రవర్తించువారు కారని జనసామాన్యము భావించుచుండిరని ఘోష్‌గారనిరి. దేశమును వదలివెళ్లిన ఆంగ్లేయుల స్థానమును భారతవర్తకు లాక్రమింపజూచుచుండిరను భావముగూడ జనసామాన్యమునకు కలదనిరి. కొంతమంది వర్తకులు, చమురుకొన్నవారి అకార్యములవల్ల యిట్టి భావములు నానాటికి పెరుగుచుండుట శోచనీయమనిరి.

ఇజ్రాయిల్‌కుపోయే విమానాలకు సహాయ నిరాకరణ

లండన్, మార్చి 28—అంతర్జాతీయ వాయుమాన సంఘానికి చెందిన లండన్ ప్రాంతీయ విమానయాన సమావేశంలో పాలస్తీనాలో యూదులఆక్రమణలోనున్న ప్రాంతాలనుండి వచ్చే విమానాలకు గాని, అక్కడికిపోయే విమానాలకుగాని ఈజిప్టు ఎట్టి సహాయమూ చేయదని ఈజిప్షియన్ ప్రతినిధి ప్రకటించాడని తెలుస్తున్నది.

నికోసియా, సైప్రసులనుండి లెస్‌ఘాజీ భాగ్దాదులవరకు ఉన్న ప్రాంతాలలో అట్టి విమానాలకు ఎట్టి సహాయమూ జరుగరాదని ఈజిప్షియన్ ప్రభుత్వం నిషేధించినదని విమానప్రయాణాల కంట్రోలును పరిశీలిస్తున్న ఉపసమితి సమావేశంలో ఈజిప్షియన్ ప్రతినిధివర్గం ప్రకటించింది

ఈ సమావేశంలో ప్రాతినిధ్యమున్న అరబ్ దేశం ఈజిప్టు ఒక్కటే. ఈ నిర్ణయం "క్రూరంగా" ఉన్నదని సంయుక్త రాష్ట్రాలు, ఇటలీల ప్రతినిధులు వాదించారట.

ఈజిప్షియన్ ప్రతినిధులలో ఒకరు గ్లోబ్ విలేఖరితో ఇలా చెప్పారు "తమ లక్ష్యాల సాధించుకొనడానికై అరబ్బులపై దారుణపర్యవసానములు జరపడానికి యూదులకు అనుమానమైనా లేకపోయింది మా నిర్ణయం క్రూరమైనదే. మేము తగిన హెచ్చరికనుచేశాము. మా కెట్టి విచారమూ లేదు."—గ్లోబ్.

"ఇండియా పాకిస్తాను సాహచర్యమే బ్రిటిషువారి కోరిక"

ఆంథోనీ యీడెను అభిప్రాయ ప్రకటన

కరాచీ, మార్చి 27: బ్రిటిషు ప్రభుత్వ మాజీ విదేశాంగమంత్రియగు ఆంథోనీ యీడెను పాకిస్తానులో పర్యటనముచేసి నేడు కరాచీలో ఈ క్రింది రీతిగా వెల్లడించెను.

భారతదేశానికి పాకిస్తానుకు మధ్య వ్యవహార సంబంధములు క్రమక్రమంగా సడలబడవలెనే కోరిక యీ ఉభయ రాజ్యములలోను ప్రబలంగా ఉన్నది. బ్రిటిషువారుకూడా అదే కోరుచున్నారు.

పాకిస్తాను ప్రభుత్వము తన సమస్యలను పరిష్కరించవలెననే పట్టుదలను మాపుచున్నదను విషయము యిటీవ నేను మకాముచేసిన యీ కొలది దినములలో నాకు స్పష్టముగా బోధపడినది.

కాశ్మీర్ కమిటీసభ్యులు జస్టిస్ ఘానుగారిని సందర్శించిరి

కరాచీ, మార్చి 27: అయిక్యరాజ్యాల సమితిసభకు హాజరగుటకై పాకిస్తాను విదేశాంగమంత్రి చౌదరి మహమ్మదు జస్టిస్ ఘానుగారు ఏప్రిలు 9 తేదీని అమెరికను విమానముమీద బయలు దేరి పోయెదరు. వారు త్రోవలో లండన్‌లో దిగెదరు. పీరికంటె కౌలాట్ నవాబైన ఖాన్‌గారు కూడ పోవుచున్నారు. అందుకై కౌలాటు ఘానుగారు నేడు క్వెట్టానుండి కరాచీకి విమానంమీద చేరిరి.

జస్టిస్ ఘానుగారు అమెరికాకు పోవుచున్నందువల్ల వారికి గౌరవార్థంగా కాశ్మీరుకమిటీసభ్యులు నేడు సందర్శించిరి. ఒక గంటపేపు మాట్లాడిరి.

కాశ్మీరు వ్యవహారములో రాయబారములు ఎంతవరకువచ్చినవో పాకిస్తాను ప్రభుత్వ ప్రతినిధులకు యీ సందర్భంలో తెలియజేసిరి.

కాశ్మీరు కమిటీసభ్యులు మంగళవారమునాడు ఢిల్లీకి ప్రయాణమై పోవుచున్నారు.

అట్లాంటిక్ ఒడంబడికలో ఇటలీ చేరుతుంది

రోము, మార్చి 27: అట్లాంటిక్ ఒడంబడికలో ఇటలీ ప్రభుత్వము కూడా పాల్గొనవలెనని ఇటాలియను సెనెటు సభలో నేటిరాత్రి తీర్మానించబడెను. అనుకూలురు 188 మంది, ప్రతికూలురు 113 మంది మాత్రమే. 7 మంది సభ్యులు గైరుహాజరైరి.

దీనిపై సభలో వోట్లుతీసికొనగా 342 మంది అనుకూలంగాను 170 మంది మాత్రమే ప్రతికూలంగాను వోట్లు యిచ్చిరి.



Fashionable Watches at Dead Cheap Prices
Swiss Made Shape as per illustration
Each Guaranteed 3 years
No 375 Small 8 3/4 Size
5 J Chrome Rs 23/8 R/Gold Rs 35/-
7 J Chrome Rs 28/ , R/Gold Rs 42/
15 J Chrome Rs. 45/ , R/Gold Rs 58/-
No. 456 Rectangular & Curved Shape
5 J Chrome Rs 32/ , R Gold Rs 38/4
7 J Chrome Rs 36/ , R/Gold Rs 45/-
15 J Chrome Rs 54/- , R/Gold Rs 65/-
No 888 Waterproof 10½" /Size
7 J Nickel Rs 45/ , R/Gold Rs 60/-
15 J Nickel Rs 78/ , R/Gold Rs 92/-
17 J Nickel Rs 95/- , R/Gold Rs 110/-
Rs 5/- Extra for Centre Second
Postage & Packing -/14.
YOUNG INDIA WATCH C
POST BOX No 6744, CALCUTTA (X

గంటల పంచాంగం

సర్వధారి సం॥ఫాల్గున బ॥అమా 19 సం॥ మార్చి 29మంగళవారం

అ మా వా స్య

ముం॥ అమ॥ రా 8-40 ఉ॥ రా 11-5 వర్జ్యం ఉ 6-49 ల 8-38 మ.

శు॥పాడ్యమి మార్చి 30 బుధవారం బు॥ మ॥పా॥ రా 11-11 శేష రా 2-5. వర్జ్యం మ 12-35 ల 2-28 మ.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ఫాల్గున బ॥ అమా॥ మంగళవారం

జనరల్ చౌదరి సమీక్ష

హైదరాబాద్ సంస్థాన స్థితిని గురించి మిలిటరీ గవర్నరు చేసిన సమీక్షను గమనించిన సంతృప్తి చెందుట అసహజముకాదు. మిలిటరీ గవర్నరు పరిపాలన ఏర్పడి ఎనిమిదిమాసములైనది. హైదరాబాదుపరిపాలనా యంత్రమును ఎరిగినవారికి, మిలిటరీ గవర్నరు పరిపాలన సాధించినది, అసాధారణమని అంగీకరింపక తప్పదు. పోలీసు చర్య అప్పుడు ఏర్పడిన అరాచక స్థితినుండి, సంస్థానమును తప్పించి ఒక క్రమ పరిపాలనా విధానమును సాగించుట సామాన్యమైన కార్యము కాదు. అందుకు మిలిటరీ పరిపాలకుల అభినందింపవలసి యున్నది.

శాంతి భద్రతలను కాపాడుట మిలిటరీ గవర్నరు ఎదుర్కొనవలసిన సమస్యలందు గడ్డుసమస్య. పోలీసు చర్యకు మూలమైన, సంస్థానమును కల్లోలస్థితికి తీసికొనివచ్చిన రజాకరు అరాచకమునేగాక, కమ్యూనిస్టు అరాచకమునుకూడ మిలిటరీ గవర్నరు ఎదుర్కొనవలసి వచ్చినది. రజాకరులు తమ అంతము సమీపించిన వెంటనే, తమ ఆయుధ సామగ్రినంతనూ కమ్యూనిస్టులకు కట్టబెట్టిరి. కమ్యూనిస్టులు చేసిన దుష్కార్యములను ఇక్కడ పేర్కొనవలసిన అవసరములేదు. అవి అందరెరిగినవే. మిలిటరీ ప్రభుత్వము వీరిని అణచుటలో కష్టసాధ్యమైనవనిని సాధించెననవచ్చును. ఇంత కష్టపడవలసిన కారణము సంస్థానములో పరిస్థితియే. కమ్యూనిస్టులకు ప్రజాభిమాన మున్నదని, అరిదు వల్లనే వారంతకాలము నిలబడగలుగుచున్నారని ప్రచారము చేయుట దగ్గు. ఇది సత్యదూరమని చెప్పవచ్చును. సంస్థాన కాంగ్రెసులోపములను, విభేదములను వారు పూర్తిగ వినియోగించుకొనిది. గ్రామీణులు కమ్యూనిస్టు ప్రచారమునుతప్ప కాంగ్రెసు ప్రచారమును తగినంతగావినలేదు. కాంగ్రెసు అగ్రనాయకుల పేర్లను వినుటతప్ప ఆ సంస్థ నిర్మాణము గ్రామములందు జరుగలేదు. అంతేకాక, కాంగ్రెసుకు దౌర్జన్య రాహిత్య సిద్ధాంతము ప్రతిబంధకమైనది. కమ్యూనిస్టులవలె వారు ప్రజలను బాధ్యస్థ పద్ధతులచే లొంగతీయుటకు వీలులేదు. దానికి తోడుగ, ప్రభుత్వ పరిపాలనాయంత్రము గ్రామములకు విస్తరించలేదు. జిల్లా స్థాయందు ప్రజలకు రాకపోకల సౌకర్యములనువని లేవు. ఇవన్నియూ కమ్యూనిస్టులకు ఉపయోగపడినవి. అక్కడి భూస్వామ్య విధానము కూడ వారి ప్రచారమునకు దోహదమిచ్చినది.

మిలిటరీ గవర్నరు తీవ్రచర్యలు కమ్యూనిస్టు ముప్పును చాలవరకు అరికట్టినవనవచ్చును. అక్కడక్కడ సమీపప్రాంతంలో రక్షణ కేంద్రముల నేర్పాటుచేసిరి. జాగీరులను రద్దుచేయుచూ చేసిన ప్రకటన ప్రజలందు పరివర్తన కలుగజేయుననుటకు సందేహములేదు. కమ్యూనిస్టుల నణచుటలో ఏమీ ఎసగని అనేకమందిని నిర్బంధించుట జరిగియుండవచ్చునని మిలిటరీ గవర్నరు అంగీకరించుట గమనింపవలసిన విషయము. అందుకు చౌదరిగారిని మెచ్చుకొందురు. సంస్థాన సైన్యములను భారత సైన్యములతో కలుపవలెనను ఆలోచన హర్షింపతగినది. కమ్యూనిస్టులను అణచుటలో నిర్దోషులనేకులు నిర్బంధమునకు గురి అయినట్లే, పరిపాలనా విషయములందు కూడ లోపములు లేకపోలేదు. దానికి కారణము, కొంతవరకు యూనియన్ ప్రభుత్వ ఉద్యోగులకు, సంస్థాన ఉద్యోగులకు సరి అయిన సహకారము లేకపోవుటనవచ్చును. కాని క్రమముగా అది తగ్గిపోగలదు. ఏమైనప్పటికీ మొత్తము మీద స్వల్పకాలములో మిలిటరీ గవర్నరు పాలన అసాధారణ కార్యములను సాధించెననవచ్చును. అన్నిటికన్న ముఖ్యము ఒక స్థిరత్వమును సాధించినది.

ఈ సంవత్సరాంతమునకు పరిషత్తుకు ఎన్నికలు పూర్తి అవనున్న విషయము, అన్నిటికన్న ముఖ్యమైనది. నూతన ఏర్పాటుకు మిలిటరీ ప్రభుత్వము ఎంత త్వరితముగ కార్యక్రమమును సాగించుచున్నదీ దీనివల్ల బోధపడగలదు. సంవత్సరాంతమునకు ఎన్నికలు జరిగిన, అతి శీఘ్రకాలమున జరిగినట్లే ఎంచవచ్చును. ఆ ఎన్నికలు సాధారణముగ ఇతర సంస్థానములందు జరిగిన ఎన్నికలంటివికావు. ప్రజాప్రాతినిధ్యము గల ప్రభుత్వము ఏర్పడుటగాక అసలు సంస్థాన భవిష్యత్తే వాటిమీద ఆధారపడియున్నది. ఈ అంశమున గమనించి, సంస్థానములోని వివిధ పక్షనాయకులు తమ ప్రచారమను కార్యక్రమమును సాగించి ప్రజలకు అన్ని సమస్యలు ఆకళింపుఅగునట్లు చేయవలసియున్నది. ఎన్నికలకు ఇప్పటికి మరి ఏడెనిమిది మాసములకన్న వ్యవధి యుండదు. అంతవరకు బహుశః ఇప్పటి మిలిటరీ ప్రభుత్వమే సాగుచూ యుండగలదు.

రష్యాకు బ్రిటిష్ ఎగుమతులు

నిబంధనల విధింపుకు బ్రిటన్ ఉద్దేశము

లండన్, మార్చి 28: బ్రిటిష్ కర్మాగారాలనుండి రష్యాకు, సోవియట్ ఉపగ్రహ దేశాలకు ఎగుమతి జరుగుతూన్న వస్తువులపై బ్రిటిషు ప్రభుత్వం నిర్బంధాలను విధించనున్నది. బ్రిటన్‌నుండి వచ్చే వస్తువులనుండి రష్యా యుద్ధానికి అవసరమైన పదార్థాలను సేకరించకుండా చేసే నిమిత్తం ఎగుమతిచేయుడానికి వీలున్న వస్తువుల పట్టికలను తయారుచేయబడుతున్నాయని తెలుస్తున్నది.

వ్యాపారం పూర్తిగా వ్యాపార సంఘాధికారంలోని నిమయమే అయినా కామన్వెల్తు ప్రభుత్వాలు బ్రస్సెల్స్ సంధిదేశాలతోనూ సంప్రతించి నిదేశాంగ కార్యాలయం పై పట్టికలను తయారుచేస్తున్నది. యూరోపియన్ పునర్నిర్మాణానికి అన్ని దేశాలకు ఉపయోగపడడానికై అమెరికన్ స్టేట్ విభాగం తయారుచేసిన పట్టికనుపరించే ఈ పట్టికకూడా తయారు చేయబడుతుంది.

అమెరికన్ పట్టికలో మూడు రకాల వస్తువులున్నాయి. మొదటిది, యుద్ధానికి పనికివచ్చే పదార్థాలు—వీటి ఎగుమతి పూర్తిగా నిషేధించబడింది. రెండవది, యుద్ధంలో ఉపకరించే పదార్థాలు—వీటి ఎగుమతిపూడా నిషేధించబడింది. మూడవది, నియమితంగా ఎగుమతి చేయబడుతున్న వస్తువులు.—గోర్.

కాశ్మీరు కమిషన్ కార్యకలాపములు

సంతృప్తికరంగా సాగుచున్నవి

పాకిస్థాన్ మంత్రులతో, కమిషన్ సభ్యుల చర్చలు

కరాచీ, మార్చి 27: కాశ్మీరు కమిషను కార్యకలాపములు సంతృప్తికరముగా సాగుచున్నవని అఖిలమిషనులో కొలంబియా ప్రతినిధియగు డా॥ ఆల్ ఫ్రెడో లోజానో నేటిరాత్రి చెప్పెను. కొన్ని ఘర్షణలను యింకను మీడియేషనులు యున్నను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వములు ప్రదర్శించుచున్న సహకార భావము భవిష్యత్తు సుభావహముగా నుండునని తనకు ఆశలు కలిగించుచుండెనని ఆయన చెప్పెను.

ఇప్పుడు కరాచీలోనున్న కమిషను సభ్యులు శుక్రవారు డా॥ లోజానో, (కొలంబియా) వాండీకర్‌కోవ్ (బెల్జియము) లెఫ్టినెంటు జనరల్ మారిస్ డిల్‌వాయ్ (బెల్జియమ్; కమిషనకు మిలిటరీ సలహాదారుడు) నేడు పాకిస్థాన్ ప్రధాని సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ గారిని, శాఖలేని మంత్రి ముస్తాక్ అహ్మద్ గారిని చూచి మాట్లాడిరి.

కాశ్మీర్ జనవాక్య నిర్ధారణాధికారి అడ్మిరల్ నిమిట్జు వచ్చుటకు తేదీ యింకను నిర్ణయింపబడలేదు. ఏవప్పటికీ ఏప్రిల్‌లో ఎప్పుడో ఆయన రావచ్చునని కమిషనకు పన్నిహితమగు వర్గములవారు చెప్పిరి.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంత పరిపాలన

రావల్‌పిండి, మార్చి 27: ఆజాద్ కాశ్మీర్ భూభాగములో పర్యటించిన మీదట కాశ్మీరు కమిషను ఉపసంఘమువారు నేడు న్యూఢిల్లీకి బయలు దేరి వెళ్లిరి. ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వము క్రింద నున్న పాంతముల సివిల్ పరిపాలన విషయమై ఉపసంఘమువారు చాలా త్వరలో నివేదిక సమర్పించెదరని తెలియుచున్నది.

అస్సామునకు రెండు లక్షల కాందిశీకులు

షిల్లాంగ్, మార్చి 23: అస్సాం రాష్ట్రంలో రెండులక్షల మంది కాందిశీకులకు వసతి కలిగించడానికై సత్వరమే ఏర్పాట్లను చేయవలసినదని భారత ప్రభుత్వం అస్సాం ప్రభుత్వాన్ని కోరినదని ఇక్కడి వార్తల ననుసరించి తెలుస్తున్నది.

రాష్ట్రంలో కాందిశీకులకై వాలున నగరాలు నిర్మింపబడతాయి. ఒక్కొక్క నగరంలో 50 వేల మంది ఉంటారు. (గ్లోబ్)

లియాకత్ అలీ లండన్ వెళ్లక పోవచ్చు

లండన్, మార్చి 27: పాకిస్థాన్ ప్రధాన మంత్రి, లియాకత్ అలీఖాన్ గారు కామన్వెల్తు దేశాల సమావేశంలో పాల్గొనడానికై లండన్ రాలేక పోవచ్చునని కరాచీలోని అధికార వర్గాల వారు విశ్వసిస్తున్నారు. కాశ్మీరులో ప్లెబిసైట్, అఫ్ఘనిస్తాన్, పాకిస్థానల మధ్య తీవ్రతలవల్ల ఆయన పాకిస్థాన్‌లోనే ఉండిపోవలసి వస్తుంది.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ప్రపంచ జాతుల సభలో పాకిస్థాన్ ప్రతినిధి వర్గ నాయకుడు, సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ గారు కామన్వెల్తు సమావేశంలో ప్రధాన మంత్రి ప్రతినిధిగా పాల్గొనవచ్చు. గ్లోబ్.

అట్లాంటిక్ ఒడంబడిక

హెన్రీవాలెస్ తీవ్ర విమర్శ

న్యూయార్కు, మార్చి 27: ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడగు హెన్రీ వాలెస్ నేటిరాత్రి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో అట్లాంటిక్ ఒడంబడికను విమర్శించుచు ప్రశ్నించి పిరోపానుతిరిగి ఆయుధబలపమన్వితమైనదానిని గాకేయుటకు అమెరికాకు 80 వేల మిలియను డాలర్లు ఖర్చగునని.

"పశ్చిమరాజ్యసమితి స్థానమాక్రమించుటయే ఈ ఒడంబడిక ప్రస్పష్టోద్దేశ్యము. ఈ ఒడంబడిక శాంతి వర్గమనులు సద్ధబూటకము. ప్రపంచశాంతికి ఏకైక సాధనము పశ్చిమరాజ్యసమితి ఈ ఒడంబడికకు ప్రభవము బలి. శాంతి స్థాపకుడు తమ మరితులేవో రష్యా అమెరికాలు తెలియజేసి, ఆమతులు నాధారము చేసికొని రాయబారములు జరుపవలసి యున్నది, అని హెన్రీవాలెస్ చెప్పెను.

పదింగల్లు, మార్చి 27: ఈ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణా కాంగ్రెస్ కార్యకర్తలిచ్చినట్లు అను హయగ్రీవాచారిగారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చివారని ఒక్కసారిగా తెలియవచ్చింది.

ధర్మకర్తృత్వసంఘంలో సోవియటు విధానం

లార్డు లిస్టోవెల్ ఖండన

కాన్‌బరా, మార్చి 27:—మలయ రాజ్యములు స్వయపాలనములుగాను బ్రిటిష్‌మంత్రి లార్డు లిస్టోవెల్ నేటిరాత్రి ఆస్ట్రేలియన్ రేడియోలో బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు, ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘములో సోవియట్ రష్యా అవలంబించుచున్న విధానమును ఖండించిరి.

ధర్మకర్తృత్వ సంఘమునందలి సోవియట్ ప్రతినిధి ప్రచారమే ముఖ్యోద్దేశ్యముగా పెట్టుకొని, అంతర్జాతీయ వ్యవహారములలో ప్రాబల్యము సంపాదించుటకుగాను ఆ సంఘములో కరంతరముగా పరాధీన దేశములకు బాధ్యతవహించు దేశముల వారిపై స్వజాతిద్వేషమును లార్డు లిస్టోవెల్ చెప్పెను. 'ఈ సోవియట్ దాడులు ధర్మకర్తృత్వము క్రింద నున్న దేశప్రజల క్షేమమునుయెడల నిజమైన ఆసక్తి వెల్లడించినవికావు. కాని అవి సంఘముయొక్క నిర్మాణమార్గములను చాలవరకు వమ్ముచేయుచున్నవి. సాన్‌ఫ్రాన్సిస్కోలో బ్రిటన్, ఆస్ట్రేలియాలు ఐక్యరాజ్యసమితి ప్రణాళికయందలి ప్రధానసిద్ధాంతములను పరాధీన దేశములకు వర్తింపజేయుటలో నాయకత్వము వహించియుండెను. కాని దురదృష్టవశమున, కలహదేశముల సమస్యను, నిష్పక్షపాతముగా రాజకీయముతో ప్రసక్తి లేకుండా విచారించు ధర్మకర్తృత్వసంఘ సత్సంప్రదాయము సోవియట్ ప్రతినిధి కృషివల్ల భగ్నమయ్యెను" అని లార్డు లిస్టోవెల్ చెప్పెను.

మలయా పరిస్థితులు

ఆగ్నేయ ఆసియాయందలి కమిషనర్ జనరల్ మాల్కమ్ మాక్డోనాల్డుతో మలయా పరిస్థితులపుగూర్చి తాను చర్చించునని లేపు నిరగపూరుకు విమానములో బయలుదేరుచున్న లార్డు లిస్టోవెల్ ఒక ఇంటర్‌వ్యూలో చెప్పెను.

"కమ్యూనిస్టులను లొంగదీయుట కు ప్రస్తుత సమయమున మలయాలో చాలినంతమంది బ్రిటిషు సైనికులున్నారు. తిరుగుబాటు అణచివేయబడుపరకు వారచ్చట వుందురు. బ్రిటిషు వారి యెడల భక్తి కలిగియున్న మలయా ప్రజలను, చైనా దేశస్థులకు సహాయము చేయుటకు బ్రిటిషువారు మరి మూలా నుండవలెను. కమ్యూనిస్టులకు సహాయముచేసిన చైనా దేశస్థులకు దేశాంతరంపంపు పద్ధతి చాలా ఫలకారియగుచున్నది అని లార్డులిస్టోవెల్ చెప్పెను.

బర్మా అడవుల ప్రభుత్వ కంట్రోలు

యూరోపియను కంపెనీలు తొలగింపబడెను

మైనూరు, మార్చి 29: అంతర్జాతీయ అటవీదారు వినియోగసభకు మైనూరకు విచ్చేసిన బర్మా ప్రభుత్వ ప్రతినిధివర్గమునకు నాయకత్వము వహించిన బర్మా ప్రభుత్వ కళబు వ్యాపారమండలి డైరెక్టరగు టి. పి. హో గారు యిట్లు పల్కిరి.

గత ఫిబ్రవరి మాసమునందియు బర్మాలోని అడవుల కంట్రోలు అంతయును పూర్తిగా బర్మా ప్రభుత్వము తీసికొన్నది. ఈ అడవులను సుత్తప తీసికొని లేపు వ్యాపారం చేయుచున్న యూరోపియను కంపెనీలకు పరిపోవు ద్రవ్యమునిచ్చి వారిని తొలగించడమైనది. రెండు పెద్ద కలప వ్యాపారపు కంపెనీలను తొలగించడమైనది. ఇంకా మిగిలియున్న మూడు కంపెనీలతో రాయబారాలు జరుపుచున్నది. బర్మాలోని లేపు కలప వ్యాపారమును ఎప్పుడైనా సాగించుటకు ఏ అంతర్జాతీయ సంస్థయైనను ద్రవ్యసహాయమును నిపుణుల సహాయమును యివ్వగలదిగా బర్మా ప్రభుత్వం కోరదలచియున్నది.

బర్మాను జపానువారు ఆక్రమించక పూర్వము 4½ లక్షల టన్నుల లేపు కలప ప్రతి సంవత్సరం బర్మాలుంచి దిగుమతి యగుచుండెను. కాని 1947-48 లో 2 లక్షల టన్నుల లేపు మాత్రమే ఎగుమతి చేయబడెను. బర్మాను జపానువారు ఆక్రమించుటవల్ల లేపు అడవులకు చాలా నష్టము కలిగెను.

బర్మాలోని అడవులను అభివృద్ధిచేయుటకు 10 సంవత్సరముల ప్రణాళిక రూపొందించబడినది బర్మాలుంచి ఎగుమతి అయ్యే కలప ముఖ్యంగా లేపకలప యిది ఎక్కువగా ఇండియాకు రవాణా యగుచుండెను. కాని యిప్పుడు చాలా తక్కువగా రవాణా అగుచున్నది. పైపై రవాణాలు ధ్వంసంఅగుట ల ఇతరము లే లేపు రవాణా చేయవలసివస్తున్నది.

ఇండోచైనాలో గెరిల్లా యుద్ధం

వియట్నాం స్వాతంత్ర్యవాదుల విజృంభణ

టోంకిను, మార్చి 27: ఫ్రెంచి ఇండోచైనాలో స్వతంత్ర ప్రభుత్వమును సాగించుచున్న వియట్నాం ప్రభుత్వపక్షమువారు ఉత్తర ప్రాంతంలో ఆనగా చైనా సరిహద్దులందు ఈశాన్యభాగమందును వాయవ్యభాగమందును గెరిల్లా యుద్ధమును సాగించుచున్నారని వియట్నాం నాయకులు హనోయిలో పత్రికల ప్రచారం చేసిరి. వియట్‌మిన్ రేడియో ప్రకటించెను. కాని ఉత్తర ఇండోచైనాలోని టోంకిను నగరమందున్న ఫ్రెంచి వారిమీద యీ తిరుగుబాటు దారులు సాగించుచున్న గెరిల్లా యుద్ధములో వారు గెల్చుందుచున్నమాట అబద్ధమని నేడు టోంకిను నగరములోని ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేను ఖండించెను.

హనాయి వాయవ్యంగా 50 మైళ్ల దూరములో ఉన్న "లాయోశే" వద్దనున్న ఫ్రెంచి సైనిక స్థావరములను వియట్‌మిన్ గెరిల్లాలు ఆక్రమించిరనువార్త అసత్యమనియు అచట ఫ్రెంచి సైనిక స్థావరములు ఏమీన్నీ లేవనియు ఫ్రెంచి సైనిక ప్రతినిధి చెప్పెను.

చైనా సరిహద్దు ప్రాంతములో నున్న కొన్ని కీలక ప్రదేశములను ఆక్రమించవలెనని వియట్‌మిన్ గెరిల్లాలు ప్రయత్నించిరి. చైనాలోని కమ్యూనిస్టులవద్దనుండి ఆ సరిహద్దులమీదుగా ఆయుధములను తెప్పించుకోవలెనని వియట్‌మిన్ గెరిల్లాలు యత్నించిరి.

కాయి ప్రాంతములో ఫ్రెంచి సంజాతులైన ప్రజలు రెండులక్షలమంది కలరు. అందువల్ల కాయిద్దనున్న ఫ్రెంచి పటాలములను అచటనుండి పారద్రోలవలెనని వియట్‌మిన్ గెరిల్లాల ఉద్దేశం. అందువల్ల వారికి "లాయోశే" ప్రాంతం ఆక్రమించుట అవసరము.

ఇండియా-కామన్‌వెల్తు

పార్లమెంటులో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 28: బ్రిటిషు కామన్వెల్తు అన్న పేరు ప్రస్తుతం కామన్వెల్తు అనే ఉపయోగించబడుతున్నప్పటికీ, ప్రభుత్వానికి తెలిసి నంతవరకు, దానిలో మార్పేమి జరగలేదని పండిట్ నెహ్రూ గారు నేడు పార్లమెంటులో కామత్ ప్రశ్నకు సమాధానమిచ్చిరి. గత అక్టోబరులో లండన్‌లో జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో యీ విషయం చర్చింపబడలేదని ధాతిర్యాతి అధికార ప్రకటనలలో కామన్వెల్తు అనే ఉపయోగించబడుతోందనీ అనిరి. కామన్వెల్తు దేశాలతో ఇండియా కలసి ఉండటమా లేకపోవటమా అన్న విషయాన్ని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించుచున్నదా అనిఅడుగగా అవునని నెహ్రూ సమాధానమిచ్చిరి.

మహావీర్ త్యాగి:—హోదాతోనిమిత్తం లేకుండా ఇండియా-వెళకటిలానే యీ ముందు కూడ కామన్వెల్తుతో సహకరిస్తూ ఉండాలని కామన్వెల్తు దేశాలు సూచించిన మాట నిజమేనా?

నెహ్రూ:—అవును.

కామత్:— ఉనికి పేరులోనేకాక, జాతి సమానత్వం, సంపూర్ణ స్వేచ్ఛ, ప్రజాస్వామికం ప్రాతిపదికమీద కామన్వెల్తు నిర్మాణ పద్ధతులు మార్పు చేయబడకుండా స్వతంత్ర భారతదేశం కామన్వెల్తులో ఉండదని ప్రధానమంత్రి హామీ యివ్వగలరా?

నెహ్రూ:— అటువంటి హామీ యిచ్చుటకు నేను సిద్ధంగా లేను.

త్యాగి:—ఈ సమాధానం నుండి, ఆగస్టు తర్వాత ఇండియా హోదా, ఐర్లాండ్ హోదాతో సమానంగా నుండునని నిర్ణయం చేయవచ్చునా?

నెహ్రూ:— ఈ విషయంలో ఆగస్టు నెల ఎట్లా వచ్చునో నాకు తెలియటం లేదు. ఇండియా హోదా, ప్రపంచంలోని యితర స్వతంత్ర దేశాల హోదాతో సమానంగా ఉండబోవుచున్నది.

కామత్:— కామన్వెల్తులో ఇండియా హోదా ఏమినప్పటికీ, ఇండియా కామన్వెల్తులో ఉండునని చెప్పుట సరియేనా?

నెహ్రూ:— ఇతర దేశాలను గురించి యితర జాతులను గురించి ప్రస్తావించుచున్నప్పుడు ఎవ్వరూ హామీ యివ్వలేరు. వీటిని గురించి ముందే వాగ్దానాలు చేయటం సాధ్యంకాదు.

ఢిల్లీ, మార్చి 28: నేడు న్యూఢిల్లీ ఇండియా పార్లమెంటులో వ్యాపారశాఖా మంత్రి కే. సి. నియోగిగారు ఆర్. కే. సిన్హా వారికిచ్చిన ప్రశ్నకు సమాధానముగా ఇట్లు చెప్పిరి.

నాకా సంబంధమైన ఇంజనీరింగు కాన్సిలే నాకాలాని ఏర్పాటు చేయు విషయమై ఇండియా ప్రభుత్వము శ్రద్ధగా ఆలోచించుచున్నది.

చాంగ్‌కైషేక్ స్వతంత్ర ప్రభుత్వ స్థాపనకు యత్నిస్తున్నాడా?

షాంఘై, మార్చి 28: చీనా తాత్కాలికాధ్యక్షుడు జనరల్ లైట్సంగ్ జెన్ కమ్యూనిస్టుల మరతులన్నిటినీ అంగీకరించే పక్షంలో, ఆ ప్రభుత్వానికి ప్రత్యర్థిగా దక్షిణ చీనాలో కాంటన్ ప్రధాన నగరంగా స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించడానికి చాంగ్‌కైషేక్ యత్నిస్తున్నట్లు షాంఘైలో విమర్శలు చెప్పుచున్నారు. చాంగ్‌కైషేక్ ప్రభుత్వంలో ప్రధానిగా ఉన్న డా॥ టి. వి. సూంగ్ చాంగ్‌కైషేక్‌తో సంప్రదింపులకు నేడు వెళ్లుచున్నట్లు ఇక్కడ తెలియుచున్నది ఈ సంప్రదింపులు అట్టి స్వతంత్ర ప్రభుత్వ స్థాపనకేనని విమర్శకులు చెప్పుచున్నారు. చీనా గస్తీ నౌకలిన్ ఘాహాకాంగ్‌నుంచి కాంటన్ వెళ్లుచున్నట్లు హాంకాంగ్ నుంచి రాయిటర్ విలేఖరి వ్రాయుచున్నాడు.

పీపింగ్ శాంతి సమాలోచనలు

పశ్చిమోత్తర చీనా గవర్నర్ జనరల్ జనరల్ చాంగ్ చిన్‌చాంగ్ ప్రభుత్వం తరఫున శాంతిరాయభార వర్గానికి నాయకుడుగా నియమించబడినాడు. ఈ రాయబారవర్గం 31 తేదీ పీపింగ్‌కు విమానంలో బయలుదేరుచున్నది.

జనవరి 14వ తేదీనుంచి కమ్యూనిస్టు నాయకుడు మావోత్సేటుంగ్ రేడియో ఉపన్యాసంలో చెప్పిన ఎనిమిది మరతుల ఆధారంపైనే సమాలోచనలు జరుగగలవని శనివారం నాడు కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది. యుద్ధ నేరస్థుల విచారణ విషయమున, సైన్య పునర్నిర్మాణము విషయమునూ ముఖ్యంగా చర్చలు జరుగగలవు.

దేశీయ, విదేశీయ బ్యాంకర్లతో ఆర్థికమంత్రి చర్చలు

షాంఘై, మార్చి 28: చైనా ఆర్థిక శాఖమంత్రులు-క్వాంగ్-యూన్ నిన్న తన దేశ ఆర్థిక దుస్థితి విషయమై చైనీస్, విదేశీయ బ్యాంకర్లతో చర్చలు జరిపెనని తెలియుచున్నది. ఈ చర్చలలో అమెరికా రాయబారి లేటన్‌స్టూవర్టు, విదేశీయ బ్యాంకర్లు పాల్గొనిరని తెలియుచున్నది.

చైనాలో ఆర్థిక సంస్కరణలు

షాంఘై, మార్చి 27: డబ్బు నోట్టు కరువు తొలగించడానికిగాను చైనా ఆర్థిక మంత్రి లియుక్వాంగ్-యూన్ చైనా సెంట్రల్ బ్యాంకుద్వారా 5, 10, 50, 100 వేల యువాన్ నాణెములు విలువగల మనియార్డరు జారీ చేయించడానికి ఆలోచిస్తున్నాడట. నోట్లు కరువుగావున్నందున అనేకమంది యజమానులు పనివారికి జీతాలివ్వలేనిస్థితిలో వున్నారు.

యువాన్‌నోట్ల విడుదల సక్రమపరచి, ధరలను స్థిరపరచి, బడ్జెటు ఆదాయ వ్యయాలు సమపరచి ఆర్థిక సంస్కరణలు సాగించడానికి ఆర్థికమంత్రి ప్రయత్నాలు చేస్తున్నాడని వదంతులున్నవి.

నేతాజీ మృతి చెందినాడనే ప్రభుత్వానికి తెలిసిన సమాచారం

న్యూఢిల్లీ, మార్చి 28: ఆజాద్ హింద్ ఫౌజ్ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మృతి చెందినాడనే భారతప్రభుత్వానికి తెలిసిన సమాచారం అని విదేశాంగశాఖ ఉపమంత్రి డా॥ కేస్కర్ నేడు పార్లమెంటులో శ్రీ కామత్ గారి ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి.

నేతాజీ సజీవుడైయే ఉన్నాడనీ, తరుణంలో స్వదేశం రావడానికి వేచి ఉన్నాడనీ లండన్‌లో ప్రచురించబడిన వార్తలనూ బ్రిటిష్ ప్రభుత్వ ఆధీనలనను భారత ప్రభుత్వం తీసుకుని ఏమదా అని కామత్ గారి ప్రశ్న.

నేతాజీ సంపద

పూర్వ ఇండియాలో నేతాజీబోస్ చేరనా ఆజాద్ హింద్ ప్రభుత్వం పేరగల ఆస్తి సంపదను గురించిన ప్రశ్నకు డా॥ కేస్కర్ గారు సమాధానమిచ్చుచూ ఆ స్తి వివరములన్నియు సేకరించలేనిగాకపోయినదని చెప్పిరి. వారిచేర ఆభరణములు, బంగారము ఇతర అమూల్య వస్తువులు చాలా ఉన్నట్లు తెలిసినదిగాని యుద్ధానంతరం పరిస్థితులు కల్లోలముగా నున్నందున దాదాపు అన్నియూ మాయమైనవనిని. పండిత్ నెహ్రూ తులూ పలినప్పుడు, అప్పుడు ప్రాచ్యదేశములలో సర్వసైన్యాధిపతిగా నున్న లార్డ్ మౌంట్‌బాటన్ సహాయంతో లాంటి బంగారమును సేకరించ గలిగినారు. పండిత్ నెహ్రూ తులు మొదలగు నాయకులలో భారతీయుల సహకారమూ సంపాదించిన విధిలో చేర్చబడినది.

సమీక్షకునికి చేయబడిన ప్రశ్నలపై విచారణ

మిలిటరీ గవర్నరు చౌదరి ప్రకటన

హైదరాబాద్, మార్చి 27: హైదరాబాద్ మిలిటరీ గవర్నరు చౌదరిగారు నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగించుచు, సంస్థానంలో సస్పెండు చేయబడిన ఉద్యోగులను గురించి ఎంతో న్యాయంగా పక్షపాతం లేకుండా వర్తిస్తున్నట్లు వివరించుచు ఒక ముఖ్యమైన ప్రకటన చేసిరి.

"సంస్థాన ప్రభుత్వోద్యోగాలలోనుండి సస్పెండు చేయబడిన 92 మంది పట్లనేను పరిశీలించుచున్న విధానాన్ని గురించి పత్రికలలో ముఖ్యంగా ముస్లిం ప్రజలలో ఆందోళనగా నున్నది. ఈ ఉద్యోగుల కేసులను మొట్ట మొదటి ప్రధాన సివిల్ పరిపాలనాధికారి, నవాబ్ జైనయార్ జంగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడ కొన్ని ఉపసంఘం వారు విచారించెదరు. వీరు ఆప్రత్యేక ఉద్యోగిని సస్పెండు చేయవచ్చునని గాని లేక తత్వ్యతి కేసంగానైనా సిఫార్సు చేయవచ్చును. దీని తర్వాత యీ కేసులను మంత్రివర్గం విచారించును. ఒక ప్రత్యేక ఉద్యోగిని సస్పెండు చేయవలసిందిగా ఉత్తరువు చేయుటకు ముందు ఉపసంఘంవారి అభిప్రాయంతో మంత్రివర్గం ఏకీభవించవలెను. కొన్ని కేసులలో మంత్రివర్గం ఉపసంఘ సిఫార్సులను తిరగగొట్టెను. పోలీసు విచారణ తర్వాత గాని, డిపార్టుమెంటుద్వారా విచారణ జరిపిన తర్వాత గాని యీ నిర్ణయం చేయబడును. డిపార్టుమెంటు ద్వారా జరిగే విచారణ హైదరాబాద్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అధ్యక్షులు కల్నల్ రహమాన్ చే నిర్వహింపబడును. ఈయన ఆ ప్రత్యేక కేసును గురించి తన సిఫార్సులను పంపును. అప్పుడు యీ కేసులు తిరిగి మంత్రివర్గం వారి విచారణకు వచ్చును. ఈ మంత్రివర్గంలో నేనుండను. మిగిలిన మంత్రులే కల్నల్ రహమాన్ సిఫార్సులమీద ఒక నిర్ణయానికి వచ్చెదరు. ఈ నిర్ణయం మీదట ఆ ఉద్యోగి మిలిటరీ గవర్నరునకు విన్నపం చేసుకోవచ్చును." అని చౌదరీ గారు చెప్పిరి.

ఢిల్లీలో చర్చలు

హైదరాబాద్, మార్చి 27: ఏప్రిల్ 8, 9 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న రాష్ట్ర, సంస్థాన ప్రధానుల సమావేశంలో పాల్గొనుటకుగాను హైదరాబాద్ మిలిటరీగవర్నరు చౌదరిగారు ఢిల్లీ వెళ్లుదున్నారు. తొలిసమావేశంలో చర్చింపబడు అంశాలలో, దేశంలో కమ్యూనిజాన్ని పూర్తిగా రూపుమాపుటానికి తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన విషయంకూడ కలదు.

లాయకాలీ మంత్రివర్గ సభ్యుల విచారణ

హైదరాబాద్, మార్చి 27: లాయకాలీ మంత్రివర్గ సభ్యులపై నెట్టబడిన కేసులదర్యాప్తు పూర్తికావచ్చుచున్నదని తెలియుచున్నది. వీరు సంపూర్ణఆరోగ్యంతో నున్నారనీ, వీరికి అన్నిసదుపాయాలు సమకూర్చ బడుచున్నవనీ మిలిటరీ గవర్నరు పత్రికా ప్రతినిధులతో చెప్పెను.

నెహ్రూ కమిటీ రద్దు

1 వ పేజీ తరువాయి

మోహరు గవాణా సదుపాయములు, ప్రజారోగ్యము, జాతీయోత్పత్తి పునర్నిర్మాణ కార్యక్రమము."

"కమిటీ తీసుకున్న కర్తవ్యము సమాప్తి చెందినది. కొన్ని

...ను భగ్నపరచెదమని బర్మా ప్రభు...
...మునకు కమ్యూనిస్టుల బెదరింపు

...పక్షం ప్రచారానికి దిగినా కత్తులు కఠార్లు ప్రాధాన్యం వహించే ప్రమాదం

...గూను, మార్చి 27: జూలై నాలుగవ తేదీన జరిగిన గడువులోపల యెన్నికలు జరుపుటకుగాను తాము యిదివరకు ప్రకటించిన మన్నిక్తితో ఈడిన కమ్యూనిస్టు బర్మా ప్రభుత్వము చెప్పినది. ప్రత్యేక అధికారము చేయుటకు కారణ ప్రస్తుతము దేశములోనున్న అస్థిర పరిస్థితిని తాము ఫాసిస్టు తీరు కాన్సిలు మంత్రి కిన్ వాటిన్ తెలిపెను. అయితే లోపల శాంతి మాసిపోతే చూపుతామే తప్ప, ఇంతటిలో యెన్నికలు జరుగవని కూడ ఆయన తెలిపెను. రాజ్యాంగ నిర్మాణ ప్రకారము బ్రిటిషు పాలనంతటి స్వతంత్రమైన 18 మాసాలా యెన్నికలు జరుగుతాయి. గత సంవత్సరం జనవరి నాలుగున బర్మా స్వతంత్ర...

...ప్లవకారుల వశంలో 14 జిల్లాలు

...దేశంలోని మొత్తం 35 జిల్లాలలో ...కంటే పైగా దినదిన విప్లవ కంపికము ... ఉన్నవి. మధ్య బర్మా, ... తీ డెల్టాలలో నిన్న నీ పం... పైనా విప్లవ సేనలవశం లో... ఎన్నికలకోసం ఎవరు ప్రచారం ...నుకున్నా, తుపాకులు, చేతిబాం... కత్తులు, కటార్లు ముఖ్యపాత్ర ధరిం... తన్నమని రాజకీయ నాయకులు ...మచున్నారు. కమ్యూనిస్టులు ఎన్ని ... పాల్గొనరని వారు నిర్ధారణగా ...నున్నారు. ఎన్నికలను చేతనైనన్ని ...పడగొట్టి తీరెదమని కమ్యూనిస్టులు ...తేటా బెదరింపు కరపత్రములు ...పంచిరి.

...లోకల్గా పెద్దపార్టీయైన ఫాసిస్టు ... ప్రజామండలి (సోషలిస్టుపార్టీ ...లోనిది) కాక, డా॥ బామా ...నాయకత్వంక్రింద, మహా బర్మాపార్టీ, ...పాసిస్ యొక్క బర్మా ప్రజా ... పక్షం, మున్నగు కొన్ని పక్షాలు బర్మాలో నున్నవి.

...ఈ వివిధ పక్షాలన్నీ కలిసి ప్రభుత్వము ...వ్యతిరేకముగా యెన్నికలలో సం... ప్రతిఘటన నొసంగునని యిది ...ప్రకటించబడినది. కాని, తాజా ...పరిస్థితులనుబట్టి అట్టి అవకాశం లేదట్లే ...కనుచున్నది.

...ప్రస్తుత ప్రభుత్వం మారిపోయి క్రొత్త ...ప్రభుత్వం రావలెనని రంగూను పురవీధు... లందు దినదినమూ ప్రదర్శనలు జరుగు...నవి. ఈ ప్రదర్శనలలో ప్రభుత్వో...ద్యోగులు, కార్మికులు, విద్యార్థులుకూడ ...పాల్గొనుచున్నారు. ప్రభుత్వం మారి...పోవలెనంటే రాజ్యాంగ నిర్మాణ...మైనా, లేకపోతే ఆలోచనద్వారా కాదనీ ...కేవలం అంతమైపోవలెనేకాని ఎన్నికలు ...జరుపుట తిగినవాతావరణము ఏర్పడదు ...కనుక ఎందు శాంతి నెలకొనవలెనని ...మా పార్టీ కోరుచున్నదనీ ప్రజలకు ఉద్బోధించు...చున్నారు.

...ర్తా ప్రతిఘటన దినోత్సవం

...న్యూఢిల్లీ, మార్చి 27: నేడు ఇండి...యాలోని బర్మా రాయబారి అయిన సర్ ...యా నివాసంవద్ద బర్మా ప్రతిఘటన ...దినం జరిగింది. కొద్దిమంది ప్రేక్ష...కులు మినహా బర్మా రాయబారి బర్మా ...జాతీయతను కెండా ఎగరవేసి బర్మా ...ప్రతిఘటన దిన ప్రాశస్త్యాన్ని గురించి వివ...రించారు. కీర్తిశేషులైన జన... ఆంగ్ సాన్ నాయకత్వ...మున యీ రోజునే బర్మాప్రజలూ, ...బ్రిటిషు కలసి జపాను ఫాసిస్టు సైనికు...లపై తిరుగుబాటుచేశారు.

...మంత్రి పురపాలక సంఘ బడ్జెట్

...రాజమండ్రి, మార్చి 26: స్థానిక పుర...పాలక సంఘముయొక్క 1948-49 సంవత్స...రానికి ఆదాయ వ్యయాలు ఎట్టివేటున్నవి, 1949-50 సంవత్సరపు బడ్జెటున్ను పరిశీలించుటకై ...శ్రీ ఏ. బి. వాగీశ్వర రావుగారి ...అధ్యక్షతను నిన్న సాయంత్రం మునిసిపల్ ...టౌన్ హాలులో సభ జరిగెను. పై అంశ...మును చర్చించుటకై ఫిబ్రవరి 21న నియ...మించబడ్డ ఉప సంఘమును రద్దు చేయవలె...నని కోరుచు ప్రారంభంలో శ్రీ వి.వి.జగ...న్నాథం గారు ప్రతిపాదించిన తీర్మానము ...తిరస్కరించబడెను. హాజరైన 19 మంది ...సభ్యులు బడ్జెటును ఏకగ్రీవముగా ...ఆమోదించిరి.

సింధియా నౌకానిర్మాణాశ్రయపుకార్మికులపై నోటీసు ఉపసంహరణ

కంపెనీ అధికారుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27: విశాఖపట్నం మందలి సింధియా నౌకానిర్మాణాశ్రయంలో నిర్మాణమునకు సిద్ధమై ఉన్న నీవ నౌకపై పనిచేసే 363 గురు నిపుణ కార్మికులపైన కంపెనీ అధికారులు జారీ చేసిన నోటీసును ప్రస్తుతం ఉపసంహరించుకొనుచున్నామని, వారి అధికారి శాంతికుమార్ ముర్రార్జీ నేడు ఒక ప్రకటనలో తెలియజేసెను.

మిస్టర్ ముర్రార్జీ ఇంకా ఇట్లు ప్రకటించెను: —

"నేను ఢిల్లీకెళ్లి భారత పరిశ్రమల శాఖా మంత్రితో ముచ్చటించినదాని ఫలితముగా, ఈ సమస్య ప్రస్తుతం ఇంకనూ పరిశీలింపబడుచున్నది. ఏదో ఒకటి నిర్ధారణగా తేలేవరకూ నీవ నౌకపై పనిచేసే 363 గురు నిపుణ కార్మికులపైన నోటీసును ఉపసంహరించుచున్నాము. కాని ఈ విషయమై కొందరింకా ఏవో అపోహలు ప్రకటించుచున్నారు. ప్రస్తుతం నిర్మాణములోనున్న మూడవ, నాలుగవ నౌకల పని తుడిచిపెట్టకూడదనీ, ఒక్క నీవ దాని పనిని ఆపివేయుటకు మేము నిశ్చయించితిమనీ నేను స్పష్టీకరించుచున్నాను.

మేము కార్మికులపై నోటీసు మృదుటకు కారణము ప్రభుత్వము మాకు ప్రోత్సాహమివ్వకుండుట కాదనీ, ప్రస్తుత పరిస్థితులలో నౌకానిర్మాణపు ఖర్చులను కంపెనీ భరించలేనందువల్ల నేనను కూడ నేను స్పష్టపరచుచున్నాను."

పశ్చిమ జర్మనీ సరిహద్దు దిద్దుబాటు

'జర్మన్ భూభాగాల ముట్టడి' అని రష్యా వ్యాఖ్య

మాస్కో, మార్చి 27: నిన్నటి దినం, ప్రకటింపబడిన పశ్చిమ జర్మనీ సరిహద్దుల స్వల్ప దిద్దుబాట్లను గురించి వ్యాఖ్యానించుచూ, సోవియట్ వార్తాసంస్థ టాస్ వానిని "జర్మన్ భూభాగాల ఆక్రమణ" అని వ్యాఖ్యానించింది.

పశ్చిమప్రాంతం మిలిటరీ గవర్నర్లు నిన్నటిదినం వెలువరించిన ఆ ప్రకటనను గూర్చి వ్యాఖ్యా నించుచూ "పశ్చిమ జర్మనీ సరిహద్దుజిల్లాలను మేరుచేయాలనే యీనిర్మాణం, పశ్చిమ రాజ్యాలు త్రిందటి సంవత్సరం జూన్ నెలలో లండనులో సమావేశమైనప్పుడే జరిగింది." అని వార్తా సంస్థ ప్రచురించింది.

"సార్ ప్రాంతాన్ని ఫ్రెంచిప్రభుత్వం కలుపుకుంటే, దాన్ని మేరు బహిరంగంగా ఆక్రమించటం గమనింపదగిన విషయం. ఆ ప్రాంతపు ప్రభుత్వం అప్పుడే జర్మనీని పరాయీకరణం చరిగణించుచున్నట్టు నిన్నటి ప్రకటన తెల్పుచున్నది."

చైనా శాంతి రాయబార వర్గం

గురువారం పీపింగుకు ప్రయాణం

నాన్కింగు, మార్చి 27: చైనా ప్రభుత్వ శాంతి రాయబారవర్గంవారు మార్చి 31 వ తేదీనమీద పీపింగు వెళ్లి ఏప్రిలు 1 నుంచి కమ్యూనిస్టులతో శాంతి సమాలోచనలు 'ఆరంభిస్తారని' నేను అధికార వార్తలు ఇక్కడి పాగినవి. నిన్న రాత్రి కమ్యూనిస్టులు రేడియోద్వారా సమాలోచనలు జరగవలసిన స్థలమూ, కాలమూ ప్రకటించిన మీదట రాయబార వర్గంలోని అయిదుగురిలో నలుగురు సమావేశమై ఈ నిర్ణయం చేశారట. వీరు పీపింగు వెళ్లకముందు చాంగ్ కై షేకును చూచారట.

కొమింటాంగు చేసిన శాంతిసూచనలకు కమ్యూనిస్టులు ఇచ్చిన జవాబుపై జాతీయ నాయకులు ఎట్టి విమర్శకూడా చేయడం లేదు. కాని అధికార వర్గాలలో ఆశ పొడగట్టుచున్నది.

అయితే శాంతి ఏర్పడేలోపల కమ్యూనిస్టుబలము లాక్రమించుకున్న యాంగ్ట్సే తీరాన శాంతి యుద్ధం జరగవచ్చునని, కొన్ని చిక్కులుండవచ్చునని అనేకమంది అనుమానిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్రావశ్యకతను గురించి ఎట్టి సందేహము లేదు

భాషారాష్ట్రసమితి కార్యదర్శికి రాష్ట్రపతి అభయం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, మార్చి 27: సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతనుగురించి హెచ్చరించడానికిగాను ఢిల్లీకి రాయబార వర్గాన్ని పంప అనుమతించవలసిందని, భాషా రాష్ట్రసంఘ ఆంధ్ర శాఖకు ప్రధాన కార్యదర్శి అయిన పి. వి. నాగభూషణంగారు పంపిన తంతికి రాష్ట్రపతి డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఈ కింది విధంగా తంతిద్వారా జవాబిచ్చారు.

"మీ తంతి అందినది. భాషా రాష్ట్రాలయొక్క ప్రత్యేకించి ఆంధ్రరాష్ట్రంయొక్క, అవసరాన్ని గురించిగాని, ఔచిత్యాన్ని గురించిగాని అగ్రనాయకత్రయకమిటీలో ఎవరికిని ఎట్టి సందేహములూ లేవు కనుక ప్రస్తుతము డెప్యుటేషను అనవసరమని భావించబడుతున్నది. అందుచేత మీరు వ్యయప్రయాసలకు లోనై ఇక్కడికి రానవసరంలేదు. జరగదగినదంతయు జరగగలదు. మిగిలినదాన్ని కాలమున్నూ కమిటీవారున్నూ నిర్ణయిస్తారు."

గుడ్డుబండిలో కొండచిలువ స్వైరవిహారం

కలకత్తాకు వచ్చే మార్గంలో జరిగిన కథ

కలకత్తా, మార్చి 27: అస్సాంలోని దిబ్రూఘర్ నుంచి కలకత్తాకు ఒక గుడ్డు బండిలో ఒక కొండచిలువ పంపబడినది. దాని పొడవు 10 మూరలు. ఒక పెద్ద కాయ్యపెట్టెలో అది ఉంచబడెను. దానితో పాటు కొన్ని తోటలు, ఎలుగు గొడ్డు పిల్లలు, కోళ్ళుకూడ ప్రయాణము చేయుచున్నవి. కొంతదూరము వచ్చినతరువాత కొండచిలువ కోళ్ళను గూచి నోరూరి నెమ్మదిగా బయటకువచ్చి, ఒక పందు కోళ్ళను చప్పరించి, ప్రక్కనేఉన్న ఇనపకమ్మీలకు చుట్టుకొని నిద్రించెను. కలకత్తా ఇంకా 45 మైళ్ళున్నదనగా రైల్వేఅధికారు లీసంగతినిచూచి, విభ్రాంతులై పెట్టె తలుపులను మూసివేసి, కలకత్తా చేరినతరువాత పలువురి సహాయముతో దానినొక సంచీలోనికి తరిమి బంధించింది.

పాకిస్థానుకు అఫ్ఘనిస్థాన్ రాజవంశకుల హెచ్చరిక

పూనా, మార్చి 26 ఇస్లాంకు ముప్పు వాటిల్లిందని దొంగ అరుపులు అరచి అఫ్ఘనిస్థాన్ మాయమంత్రం చేద్దామని పాకిస్థాన్ ప్రయత్నించుచున్నది అని అఫ్ఘన్ రాజవంశకులు సర్దార్ హబీబుల్లాఖాన్, సర్దార్ ఇనాయతుల్లాఖాన్, సర్దార్ హబీబుల్లాఖాన్‌లు నేడొక ప్రకటనలో హెచ్చరించిరి. అఫ్ఘనిస్థాన్‌లో రాజకీయ నాయకులకు ప్రజల మీద ఎక్కువ ప్రాబల్యం లేదని గమనించి పాకిస్థాన్ ఈఎత్తు వేసిందని పాకిస్థాన్ కుతంత్రములకంటే తమ్ముదాము రక్షించుకొనుటకు సరిహద్దు రాష్ట్రప్రజలు కొండజాతి ప్రజలు అఫ్ఘనిస్థానీయులు ఏకం కావలెనని వారు ఉద్బోధించిరి.

టించుచున్న 4 గురు బ్రిటిషు సందేశహరులలో ఒకడైన గార్డన్ వాకర్ నేడు కొలంబోనుండి ఇక్కడికు వచ్చెను. ఆయనకు హైకమీషనర్ సర్ ఆర్థిబాల్డుపై పలాంపిమానాశ్రయంద్వ స్వాగతమిచ్చెను.

పాకిస్థాన్, సింహళములలో తాను జరిపిన చర్చలు, "ఫలవంతంగా, స్నేహపూర్వకంగా, నిర్మొహమాటంగా" ఉన్నవని వాకర్ చెప్పెను గాని అసలు చర్చలు దేనిని గురించో చెప్పలేదు. అతనిక్కడ ఉండబోవు వారం పదిరోజులలో సూపంపిన్ పెహ్రూను, భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి బాజ్పాయ్ గారిని కలిసికొని చర్చించును.

కలకత్తాలో రహస్య ఆయుధాగారంపై పోలీసుల దాడి

కలకత్తా, మార్చి 27: దండం విమానాశ్రయంపైన బసీర్హాట్ పోలీసుస్టేషనుపైన ముగ్గురిలో జరిగిన సాయుధదాడులనుగూర్చి దర్యాప్తు చేయుచుండగా దొరికిన సమాచారము వసుపరించి, పశ్చిమ బెంగాల్ సి. ఐ. డి. అధికారులు, యితర పోలీసుల సహాయంతో గరిసాయంత్రం ముగ్గురికలకత్తాలో ఒకచిన్న రహస్య ఆయుధాగారమును కనిపరచుకొనిరి. వారు అనేక రకాలుగు వస్తువులను, మందుగుండు సామగ్రిని పట్టుకొనిరి. అందులో, సైనికులుపయోగించే 18 రకాలబాంబులు, రైఫిల్, పిస్టల్ తూటాలు వియ్యికైగాను, స్టేన్‌గన్, మరతుపాకి, టామీ తుపాకి, మందుసామగ్రి ఇన్ సెండియరీ బాంబులవలె తయారుచేయుటకిన రసాయనద్రవ్యములు, బాంబులు తయారు చేయుటకు పనికివచ్చు వివిధ సామగ్రి వారికి కొరకెను.

అన్యదేశీయులపట్ల అమెరికనుల బాధ్యత

ట్రూమన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మార్చి 27: యుద్ధ ఫీతత్సములల్లో కాపాడబడుతున్న అన్యదేశీయులలోని అశేష ప్రజలపట్ల అమెరికనుల విశ్వస్త ధర్మమును గురించి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు ఒక చిన్న రేడియో ఉపన్యాసమున తెలియజేసెను. స్వాతంత్ర్యమునకు, న్యాయమునకు ఆశ పెట్టుకొని ఎదురుచూచుచున్న వారందరికి, అమెరికనులు, తమ శక్తిచేతను, కడపడిచేతను, ఉపశమనము కలుగచేయగలము. ఇతర దేశములందు అనేకచోట్ల ప్రజలు అనుభవించుచున్న కష్టములు అదృష్టవంతులైన అమెరికనులకు ఆశింపు కాజాలవు.

ఇండోనీషియా ఫెడరలిస్టులు

సమితి తమనుకూడ గుర్తించవలెనని సూచన

బటేవియా, మార్చి 27: డచ్చిరమీమవరు డా॥ లూయిస్ బాల్కు ఇండోనీషియా ఫెడరలిస్టులకు నేడు జరిగిన సమావేశమున, ఇండోనీషియా తాగాయిదాలో తమకుకూడ ఒక కక్షిదారుగ భద్రతా మండలి గుర్తించవలెనని, ఫెడరలిస్టుల అధ్యక్షుడు పాంటిగూనక్ సుల్తాను తెలియజేసెను. సమితి ఆధిపత్యమున రిపబ్లికనులతో డచ్చిప్రభుత్వము సంప్రదింపుల జరుపవలసిన నిర్ణయము గురించి చర్చించుటకు నేటి సమావేశము జరిగెను.

ధనందాచి తిండితినక చచ్చిన పరమలోభి

బోహోనెస్‌బర్గ్, మార్చి 26: ఇటీవల బోహోనెస్‌బర్గ్‌లో ఒకవ్యక్తి, సిమియన్ పిల్లింగ్‌స్కీ తిండిలేక నిస్సారంతో చచ్చాడు. అతడు కాటేసిన పోగుజేస్తూ ఒక కొట్టాంలో నివసిస్తూ యేకాకిగా వుండేవాడు. ఇరుగుపొరుగువారు ఇల్లాళ్ళు కుక్కకు పాలుపోసి అవశేషాలు వడిశే దొంగతనంగా ఆపాలు తాగేవాడు. వాళ్లు తిని పారేసిన బొమికలూ అవ్వి తెచ్చి వాటిలో చారు కాచుకు తాగేవాడు.

తీరా చచ్చిన తరువాత చూస్తే, 922 పౌనులకు బ్యాంకు ఖాతా, 9,000 పౌనుల గృహనిర్మాణ పరపతి పంపాల నిల్వ దక్షిణుల 1,000 పౌనుల ఉమా పత్రం బయటకొచ్చినై. ఒక్క నిప్పుపెట్టెలో ఒకొక్క పెన్నీవున్న నిప్పుపెట్టె లెన్నో దొరికినై.

ఇంకా కరెన్సీనోట్లూ, బంగారు కాసులూ దొక్కడో పాతేసివుంటాడని, ఊరూ వాడా పారలు పలుగులూ తీసుకు నిలకట్టాకొట్టాంపల్లగించి పోస్తున్నారు.

మద్రాసుకు కేంద్ర ఆహారమంత్రి రాక

మద్రాసు, మార్చి 27: ఇండియా ప్రభుత్వ ఆహార, వ్యవసాయమంత్రి జయరాందాసు దొరైరాజు వెంకటరమణుండి మోటారుకారులో నేటిరాత్రి 8-45 గంటలకు ఇక్కడికివచ్చి ప్రభుత్వ భవనంలో బస చేశారు.

హయిద్రాబాద్‌నుంచి తిరిగివచ్చిన శ్రీ పి. వి. చలపతి మొదలియార్ శ్రీ షెనాయ్‌స్థానే నిజాం జిల్లా కలెక్టరుగ శాశ్వతముగ నియమింపబడిరి.

రిపబ్లికన్ నాయకునికి బటేవియా రేడియో సందేశము

బటేవియా, మార్చి 27: రేపు బంకాపేలో వంకట్ పినాంగు నందు ఐక్యరాజ్య కమిషనువారిని కలవ వలసినదని ఇండోనీషియా రిపబ్లికు రాయబారవర్గ నాయకుడైన డా॥ మహమ్మదు రోయెమ్‌కు బటేవియా రేడియో నేటి రాత్రి సందేశం ప్రసారంచేసింది.

ఐక్యరాజ్యసమితి నిర్వహణాధీన చిచ్చి రిపబ్లికను రాయబారవర్గాలమధ్య బటేవియాలో జరగనున్న సమావేశాన్ని గురించి చర్చించడానికి ఐక్యరాజ్య కమిషనువారు బంకాదీవికి ఆహ్వానించబడ్డారు. వీరు ఈ దీవిలో ఒకగోజామాత్రమే ఉంటారు.

తూర్పు, పశ్చిమ యూరప్ రాజ్యాల మధ్య సామరస్యం

ప్రొఫెసర్ హెరాల్డు లాస్కీ సూచనలు

న్యూయార్కు, మార్చి 28: పశ్చిమ రాజ్యాలకు, తూర్పు యూరప్ రాజ్యాలకు, మధ్య సమరసభావం నెలకొనుటకు బ్రిటిష్ లేబర్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రొ॥ హెరాల్డు లాస్కీ నేడిక్కడ కొన్ని సూచనలు గావించెను.

జనరల్ ఐసెన్‌హోవర్ లాస్టుమాంటు బాటెన్, హోల్మ్‌స్టుల్లాంగ్, (వార్సియర్ విదేశాంగమంత్రి) లియన్‌బ్లమ్ (ఫ్రెంచి సోషలిస్టు మాజీప్రధాని) వీరు మాస్కోకు వెళ్ళి స్టాలిన్‌తోనూ ప్రొ॥ లాస్కీ మరియూ పశ్చిమ యూరప్‌ల శాంతిచర్చలకు జరుపవలసి యుండునని రష్యన్ ప్రభుత్వముతో మాట్లాడవలెనని ఆయనసూచించెను.

స్టాలిన్, ట్రూమన్, అట్లీ, (ఫ్రెంచి ప్రధాని) విల్లీల సమావేశమునకు పునాదినిగూడా వీరి చేత వేయించవచ్చునని లాస్కీ సూచించెను.

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక శేషం రక్షణ సన్నాహం మాత్రమేనని పైన సూచింపబడిన ప్రతినిధివర్గం రష్యాకు స్పష్టం చేయవలసి ఉంటుందనికూడ లాస్కీ అనెను.

ప్రొ॥ లాస్కీ ఇప్పుడు అమెరికాలో ఉపన్యాస సంచారం గావించుచున్నాడు.

మహాత్మా గాంధి వీలునామా

అహమ్మదాబాదు, మార్చి 27: 1940 ఫిబ్రవరి 20 న గాంధీమహాత్ముడు వ్రాసిన వీలునామా ఇక్కడి జిల్లాకోర్టువారికి దాఖలు చేయబడింది. ఈ వీలునామాకు ఎట్టి ఆస్తి తరగులు గాని కలవారు 1949 ఏప్రిలు 21 నాడు స్వయంగా గాని, ప్లీడరుద్వారా గాని తమ అభ్యంతరాలను ఈ కోర్టుకు తెలుపవచ్చునని జిల్లాజడ్జి నోటీసు జారీ చేశాడు. అభ్యంతరాలు లేనిపక్షంలో వీలునామా అమలు జరిపేవారిలో ఒకరయిన సరహారి పరిఖక్షు ప్రమాణాధికారం ఇవ్వబడుతుంది.

లార్డు లిస్టోవెల్

ఢిల్లీ, మార్చి 27: న్యూజిలాండులో చర్చలు ముగించుకుని బ్రిటిష్ ప్రత్యేక రాయబారి లార్డులిస్టోవెల్ నేడు ఢిల్లీలో తిరిగి ఢిల్లీకి చేరెను.

ఆంధ్రబాలికా పాఠశాల తగవు

పరిష్కారమునకు సిపారసు ప్రయత్నం

ఖమ్మంపెట్టు, మార్చి 25: స్థానిక ఆంధ్రబాలికా పాఠశాల ఉపాధ్యాయులకూ, కార్యవర్గమునకూ వచ్చినతగాదాలను తొలగుపరచుటకు కలుగని కళ్ళత పరచుటకై తగిన ఏర్పాట్లుచేయుటకు గాను నిన్న జరిగిన పౌరసభలో కమిటీ సభ్యులు నారాయణ అప్పన్నయ్యగారు డాక్టర్ యన్. వి. సీతారామయ్య, కోనాపట్టాభి రామయ్యగార్లతో కూడిన ఒక సమితి ఎన్నుకోబడెను.

ఈ పాఠశాల కొమ్మిది సంవత్సరముల క్రితము స్థాపింపబడెను. ఈమధ్య ఈ పాఠశాలా నిర్వహణ సంఘ కార్యదర్శిగారు ఉపాధ్యాయులపై బోధనాపద్ధతి నీచముగా యున్నదని ఆక్షేపిస్తూ ప్రధానోపాధ్యాయునికి వ్రాసినలేఖకు నిరసనగా ఉపాధ్యాయులందరు సమ్మె చేసిరి. విద్యార్థినుల తల్లిదండ్రుల కృషిఫలితంగా ఉపాధ్యాయులు సమ్మెను విరమించి మూడు దినములనుంచి పాఠశాలలో పని చేయుచున్నారు. ఐనప్పటికీ భవిష్యత్తును దృష్టియందుంచుకొని ఉపాధ్యాయులకు, కార్యవర్గమునకు తగాదా సమసిపోవుటమే శ్రేయస్కరంగా పై సమితి ఏర్పడినది. స్వ. వి.

అకాబాలో బ్రిటిషు సేనలు

సమితి కార్యదర్శికి తాను తంతి నివ్వలేదని బంచి ప్రకటన

లండన్, మార్చి 26: ట్రాన్స్‌జోర్డాన్ హోర్బుగునందు, అకాబా తంతు బ్రిటిషుసేన లుండుట మూలముగ యేర్పడిన తీవ్ర పరిస్థితిని పర్యవసానము చేయవలసినదిగా బ్రిటనును కోరలసినదిగా, తాను సమితి కార్యదర్శికి తంతి నివ్వలేదని రాజ్ బంచి నేడు తెలిపెను. అకాబాలో బ్రిటిషు సేనలుండుట ట్రాన్స్‌జోర్డాన్‌లో యుద్ధవిరామమునకు ఇజ్రేల్ జరుపుచున్న సంప్రతింపులను క్లిష్టపరచవచ్చునని ఇజ్రేల్ అధికారి పేర్కొనెను. అయినప్పటికీ ఒప్పందము కుదురవచ్చునని తెలిపెను.

శాంతి సమావేశమునకు అంగీకరించిన ఇజ్రేలును సమర్థించిన స్థితి అవునని ఇజాక్, ఈజిప్టు, సిరియాలందు అభిప్రాయమున్నది. సిరియా ప్రతినిధులు తమ అభిప్రాయములు మరికొన్ని మధ్యవర్తి కమిషనుకు తెలియజేసెను. రెబ్బాన్ సోమవారము తన సమాధానము తెలుపును.

భీమవరం హైస్కూలులో సంఘటన

ప్రధానోపాధ్యాయుని ప్రకటన

భీమవరం, మార్చి 10:—స్థానిక యు. ఎల్. పి. ఎం. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు వి. హెచ్ గారిట్లు ప్రాశారు:

'ఆంధ్రపత్రిక' మార్చి 6-వ తేదీ సంచికలో 'హిందూ విద్యార్థులపై దౌర్జన్యము' అనే శీర్షికతో ప్రచురితమైన వార్త ఆశ్చర్యము కలిగించినది. అందు కొన్ని విషయములు అసత్యములగుటచే, అని కలనైనమన్యులకు తావొసంగునని భయపడి లోకమునకు సత్యమును ప్రకటించుటకై యీ ప్రకటనను మీ పత్రికకు పంపుచున్నాను.

హిందూవిద్యార్థులపై దౌర్జన్యముచేసినది విద్యార్థులుకాదు విద్యార్థేతరులు ఉత్తరమునూచినది ఉపాధ్యాయులేకాని విద్యార్థులుకారు. ఆ ఉత్తరము యే జాతియే పేరుగల బాలికకు వ్రాయబడెనో తెలుసుకొనుటకు తగిన అవకాశములలేవు. తానొక ఉత్తరమును వ్రాసితినని యు దానికి సమాధానము రాకపోవుటచే మరల వ్రాయుచుంటినని యు అయినకుటకే తాను వ్రాసిన ఉత్తరములో అంగీకరించెను. ఉపాధ్యాయుని ప్రోద్బలముతో క్రైస్తవ విద్యార్థులు హిందూ విద్యార్థులపై దౌర్జన్యమును సాగించిరనుట సత్యమికాదు. పోలీసులు అప్పగించుటకు క్రైస్తవ విద్యార్థులను విద్యార్థేతర హిందువులు తీసికొని నట్లునప్పుడు వారిని తన్ని కొట్టి లాగుకొని పోయిరి. అసలు జరిగిన దిది.

'అఖిలాంధ్ర సాహిత్య సమ్మేళనము'

గుంటూరు, మార్చి 26: ఈ నగరమున సుప్రసిద్ధ సాహిత్యవేత్తలు కొందరు 24 వ తారీఖు సాయంకాలం సమావేశమై 'అఖిలాంధ్ర సాహిత్య సమ్మేళనము' అను విద్యాసంస్థను స్థాపించినారు. దీనికి సాహిత్యాచార్య లాక్షణిక శ్రీ జమ్ములమడక మాధవరావు శర్మగారును, విద్వాన్ హిందీకోవిద శ్రీ వారణాసి రామమూర్తిగారును వ్యవస్థాపకులు. వేద, దర్శన, సాహిత్య, కళా శాస్త్రములూ, ప్రాచీన ఆంధ్రసాహిత్య, ఆధునిక సాహిత్య విభాగములూ, సంస్కృత, ప్రాకృత, పాళీ, దేశీయ, అన్యదేశ భాషా విభాగములూ, యిందు ప్రధానములుగా తీర్మానింపబడినవి. కంతరకు యీ శ్రీ వారు యిందు సభ్యులుగా నుండుట కంగీకరించిరి శ్రీ శిష్టకరస్వామి, సీతారామ భట్టాచార్యులు, పాతకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి, సాహిత్యరత్న కోట సంపతరావు శర్మ సాహిత్య శిరోమణి భాగవతుల కటుంబశాస్త్రి, కులపతి అవధి బాలాంజనేయులు, డా॥ మారేమండ రామారావు పుట్ట త్రిపురాంతకాచార్యులు, ఈయూర్లో పిరిరాఘవాచార్యులు, కవిదిగ్గజ, కవిప్రపంచ చక్రవర్తి, ఆంధ్రదేశములోని ప్రధాన విద్యాసాహిత్య సంస్థలనుండి ప్రతి ఒకరు ప్రతినిధులకు యిందు సభ్యులుగా చేర్చుట కుతీర్మానించబడినది.

మ. కో. ల్యాండుమార్టిగేజ్ బ్యాంకు అధ్యక్షుడు

చెన్నపురి, మార్చి 28: శ్రీ భోగరాజు వెంకటరత్నముగారు మద్రాసు కోపరేటివు లాండ్ మార్టిగేజ్ బ్యాంకు ప్రెసిడెంటుగ ఎన్నుకొనబడిరి.

న్యూఢిల్లీ, మార్చి 27: రక్షణ పట్టణాలలో గాక ఇతరచోట్ల, దినసరిగ్రుడు కాగితపు అమ్మకాలపై వేయబడే అదనపు ధారిని 6 పైసలనుండి 9 పైసలకు ఏప్రిల్ 1 తేదీనుండి పెంచుటకు ప్రభుత్వము నిర్ణయించెనని నేడు ప్రకటింపబడినది.



ఆరోగ్యవంతుడును సుఖవంతుడును

ఊరుగాక మనిషి పేరు పేరి ఆరోగ్యాన్ని నిల్లి ఒకంట కనిపెట్టి చూస్తూఉంటుంది. అవసర సమయాన "జేము గ్రైప్ స్టాప్ వాటర్" మీ శరీర స్థితిని త్వరగా పరీక్షించి ఆరోగ్యవంతులుగానూ, సుఖముగాను ఉండేటట్లు చేయగలదని అమితు తెలుసును. తలనిప్పుల బాధలకు అంటకడుపునొప్పి, అజీర్ణము, పైత్యము, పాలపండ్లు మొలచేటప్పుడు దిక్కులకు యిది ఎంతో అమోఘముగా పనిచేసుంది

జేము గ్రైప్ స్టాప్ వాటర్

జేమ్సు కెమికల్ లేబొరేటరీస్, మదరాస్.

ప్రొప్రైటర్లు. జేమ్సు పెర్‌ఫ్యూమర్ కంపెనీ

ప్యూమిలెట్

రుచ్యమైనది

గొంతుజబ్బుకు

దేవదారుసంబంధమైనది.

ఊపిరితిత్తులను, గొంతుకను అంటుకోగములనుండి రక్షించును

బెంగాల్ కెమికల్ ప్రొడక్టు

BENGAL CHEMICAL

మదరాసు యేజంట్లు:

ఎ. దేశాయ్‌గౌండర్ & కంపెనీ,

41, ఎంకరు కీడ్, మదరాసు.

కావలెను

ఫౌంటెన్ కలాలు, టార్చీలు, రబ్బర్, ప్లాస్టిక్ సామానులు కైగారాలకు జీతము లేక కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన మరతులు వివరములకు GUPTA & GOEL, 101, Narayan Dhuru Street, Bombay 3

అస్తి అమ్మకము

చాత్తేరు అప్ల్యాండ్సులో సుమారు 10¼ ఎకరములు, 8¾ ఎకరములు విస్తీర్ణముగల రెండు మంచి నివేశన స్థలములు అమ్మకమునకుగలవు. ఇవి మెయిన్ రోడ్డుతోకలసి మునిసిపల్ నీటి పంపు విద్యుద్దీపములు వేసుకొనుటకు వీలుగ నుండుటచే చక్కని గృహనిర్మాణమునకు సదుపాయముగ నుండును. వలయువారు యీ దిగువ చిరునామాకు వ్రాయుడు. బాక్సు నెం. 477C/o ఆంధ్రపత్రిక, మదరాసు. 1

ప్రకటన

బెంగాల్ నాగపూర్ రైల్వే

రైల్వే మెటీరియల్సు కన్సెషన్ రేట్లు రద్దుచేయబడుట

రైల్వే మెటీరియల్సు అండ్ స్టోర్సు టారిఫ్ నెం. 6లో వివరించిన రైల్వే మెటీరియల్సు, స్టోర్సుయొక్క అన్ని రకముల సరుకుల రవాణాకు సంబంధించిన రైల్వే మెటీరియల్సు కన్సెషన్ రేట్లు 1-4-1949 నుండి రద్దుచేయబడినవి.

అదేరోజునుండి అనగా 1-4-49 నుండి, రైల్వే మెటీరియల్సు, స్టోర్సుకు పబ్లిక్ ట్రాఫిక్‌యొక్క నిబంధనల ననుసరించి రేటు వర్తింపచేయబడును.

పూర్తి వివరములు కలకత్తా, సిద్దర్ పూర్, ఇ. ఎం. రైల్వే కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు (R & D) ఆఫీసునుండి తెలిసికొనగలవు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

వరంగల్, నల్లగొండ జిల్లాలందు కమ్యూనిస్టుల అరాచకం తగ్గినది

హైదరాబాద్ సంస్థాన పరిస్థితులను సమీక్ష చేయుచూ మేజర్ జనరల్ చౌదరీ సంభాషణ

జాగీర్‌లనురద్దుచేయుటకు క్రొత్తముసాయిదా

హైద్రాబాదు, మార్చి 27. "ఇటీవల ఒక క్రొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వరంగల్ నల్లగొండ జిల్లాల్లో కమ్యూనిస్టు అరాచకాన్ని బలవత్తరంగా తల చిదుకగొట్టి వేస్తున్నాం. సక్రమంగా ఒకరిద్దర అమాయకుల్ని ఎక్కడైనా అనుమానంమీద నిర్బంధించవలసి వస్తున్నా, వారికి నేను క్షమార్పణ చెప్పుకుని వెంటనే విడుదలచేయించే యేర్పాట్లు చేస్తున్నాను." అని హైదరాబాదు పరిస్థితి సమీక్షచేస్తూ జనరల్ చౌదరీ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపెను.

హైదరాబాదు ప్రస్తుత సైనిక బలం 18,000 దాకా వుంది. అక్టోబరు 1వ తేదికి ఈ బలాన్ని 9,600 కు తగ్గించి వేస్తున్నామని చౌదరీగారు నన్నారు.

హైదరాబాదు, మార్చి 27 బోలారమ్ రెసిడెన్సీలో యేర్పాటుచేయబడిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరీ, హైదరాబాదు పరిస్థితులను సమీక్షచేస్తూ ఈదిగువ విషయాలు ప్రకటించారు.

కాశీం రజ్వీ కేసు

"కాశీంరజ్వీ కేసు భోగట్టా ఇంకా కొనసాగుతోంది. ఈ విచారణ యే రూపంలో వుండాలో యింకా యే నిర్ణయము చేయలేదు. కాశీంరజ్వీ మీద వున్న అభియోగాలలో ఉర్దూ జాతీయ దినపత్రిక 'ఇమ్రోజ్' సంపాదకుడు పోబ్బల్లా భానును హత్యచేసిన కేసు కూడా వుంది. ఆ వ్యవహారంలో కూడా ఇతనికి సంబంధం వున్నట్టు అభియోగం వుంది."

కమ్యూనిస్టుల పరిస్థితి

"వరంగల్, నల్లగొండ జిల్లాల రెంటిలోనూ కూడా కమ్యూనిస్టుల అరాచకం త్వరత్వరగా అంకెకు వస్తోంది. కమ్యూనిస్టుల బాధను అంతం చెయ్యటానికి లోగడ అవలంబించిన విధానాలవల్ల అనుకున్నంత తృప్తికరమైన ఫలితాలు కలగలేదు ఇప్పుడు తిరిగి క్రొత్తగా అమలుజరుపుతున్న విధానాలవల్ల చాలా చురుకుగా పనిసాగుతున్నది ఈ రెండు జిల్లాలలోనూ కూడా కమ్యూనిస్టుల అరాచకం చాలావరకు అంకెకు వచ్చేసింది. అయితే ఈ కొత్త విధానంలో కొద్ది యిబ్బందులున్నయ్,— యేమంటే అప్పుడప్పుడు నిరపరాధులను కూడా ఒకరిద్దరిని అనుమానించి నిర్బంధంలో వుంచే అవకాశం వున్నది. అలా అమాయకులైనవారు అరెస్టు చేయబడినప్పుడు వారికి క్షమార్పణ చెప్పుకుని వెంటనే విడుదల చేయించుతున్నాను. త్వరితగతిని సత్ఫలితాలు యేర్పడటానికి ఈ నూతన విధానాన్ని తప్పనిసరిగా అమలు జరుపవలసివచ్చినందుకు విచారిస్తున్నాను.

"వరంగల్లు జిల్లా అంతా సంపూర్ణంగా అంకెకు వచ్చినట్టే, కడచిన మూడు వారాలలోనూ అక్కడేమీ క్రొత్త సంఘటనలు లేవు. అక్కడక్కడ చెదురుగా ఒకటిరెండు చిన్నిచిన్ని సంఘటనలున్నాలెక్కలోని కావు.

"నల్లగొండలో ఈ సమస్య మొదట్లో కొంతగడ్డుగానే వుండేది. ఇప్పుడిప్పుడే కొంచెం తెరపి యేర్పడుతోంది. ఈసమస్య నేను స్వయంగా నల్లగొండ వెళ్ళివచ్చాను. పరిస్థితులు తృప్తికరంగా వున్నట్టు హైదరాబాదు, ఇండియన్ యూనియన్ల పౌర పరిపాలనాధికారులు ఉభయులూ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు.

"ధాన్య లెవీలు సక్రమంగా వసూలౌతున్నయ్. ఓటర్ల జాబితాల తయారు చేసే కార్యక్రమం, ఇళ్లకు నెంబర్లువెయ్యటం వగైరా యితర కార్యక్రమం తృప్తికరంగా జరుగుతోంది.

"కమ్యూనిస్టులు, సరిహద్దులోవున్న అత్రాఫ్ బాల్‌దా జిల్లాలోకి జొరబడుతున్నట్లు కొన్నివార్తలు ప్రకటించబడుతున్నయ్. ఈ జొరబడుతున్నది కమ్యూనిష్టులుగాదు. అక్కడ కొందరు గూండాలు చేరారు. వారిని చుట్టుముట్టడానికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకుంటున్నది. వారిజపండు పిందుతుంటే కొన్ని బందువులు పక్కకు చిందటం సహజం.

కమ్యూనిస్టు ఖైదీలను ప్రత్యేకముగా నుంచుచున్నారు. కమ్యూనిస్టుల తత్వము సాధారణ నేరస్థుల ఖైదులోని కొక్కకుండ వారిని విడిగా నుంచుచున్నాము.

"ఢిల్లీలో జరుగనున్న రాష్ట్రమంత్రుల సమావేశంలో హైదరాబాదు వివరాలు నివేదించటానికి ఏప్రిల్ 8వ తేదీన ఢిల్లీ వెడుతున్నాను. తక్కిన వివరాలతో పాటు కమ్యూనిస్టుల విషయం కూడా చర్చింపబడుతుంది

"హైదరాబాదులో నియమింపబడిన కొంతమంది ఇండియన్ యూనియన్ ఉద్యోగులలో లంచాలు మరిగిన విషయం తెలుసుకొని వారందరినీ తిరిగి తిరిగి వారి వారి రాష్ట్రాలకు పంపివేశాం. వారి విషయం ఆయా రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదుచేశాం. వారిమీద క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడుతున్నయ్.

"నైజాం ప్రభుత్వోద్యోగులలో ఇప్పటికి బర్తరఫ్ చేయబడినవారు తొంభై యిద్దరు.

ఆహార పరిస్థితి

"ప్రస్తుతమున్న ఆహారపరిస్థితి యేమంత ఆందోళనకరముగా లేదు. ముందు ముందు కొంత కలవు పరిస్థితులు యేర్పడే సూచనలు కనుపించుచున్నా, ధాన్య సేకరణము విజయవంతముగా సాగించి అట్టి పరిస్థితి యేర్పడకుండ యెదుర్కొనగలవు

పరిశీలనలు, జాగీరులు

"పంచదార, సింగరేణి బొగ్గుగనులు మొదలైన కొన్ని ప్రధాన కీలక పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

"జాగీరులను రద్దుచేసే విషయంలో లోగడ తయారైన చిత్తుముసాయిదా కొంత సంస్కరింపబడి క్రొత్త ముసాయిదా తయారు చేయబడుతున్నది. ఇది పరిపూర్తి కావటంతోనే దీని ప్రతులు జాగీరుదారులందరికి పంపుతాం. హైదరాబాదులో వున్న జాగీర్లను ఒక్కసారి తుడిచివేయడం సాధ్యమయ్యే పనికాదు ఈ సమస్య తక్కినరాష్ట్ర ప్రభుత్వాలన్నిటికి కూడా కొరకరాని కొయ్యగానే వుంది. కాని త్వరలోనే ఈ కార్యక్రమం పూర్తిచేస్తాం.

"సంస్థానంలో భూమిసంస్కరణలు ప్రవేశపెట్టానికి, కావలసిన భోగట్టాలు సేకరించి తగిన సలహాల నివ్వటానికి, తగిన నిపుణుల సలహాసంఘం నొకదాన్ని వెంటనే నియమించుచున్నాం."

విలేఖరులు అడిగిన యితర ప్రశ్నలకు సమాధానం చెబుతూ మిలిటరీ గవర్నర్, నిర్బంధంలో వున్న, మీర్‌లాయిక్‌అలీ మొదలైన మాజీ ప్రభుత్వమంత్రులు మంచి ఆరోగ్యస్థితిలో వున్నారనీ కమ్యూనిస్టు నిర్బంధితులను, జైళ్ళలో, ఇతర ఖైదీలతో పాటుగాక ప్రత్యేకంగా అట్టిపెడుతున్నామని తెలియజేశారు.

హైదరాబాదు లోగడ ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర ప్రభుత్వాధికారులను కలుసుకొని రాజ్యాంగనిర్మాణ సభకు ఉండవలసిన నియోజకవర్గాలు వగైరా విషయం చర్చించానన్నారు.

వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేయటానికి ఉద్యోగులను సేకరించే విషయంలో బొంబాయి ప్రభుత్వంతో యేర్పాట్లు జరుగుతున్నాయి.

తాను మిలిటరీ గవర్నరుపదవిని త్యజించి, ఢిల్లీలో అంతకంటె పెద్ద ఉద్యోగము స్వీకరించనను వదంతులు కేవలము నిరాధారములని ఆయన చెప్పుచు ప్రజలకు సందేహము, అనిశ్చితభావము కలుగజేయుటకు యిట్టి దంతులు వ్యాపింప జేయుచున్నారనిరి.

హైదరాబాదు సేన

హైదరాబాదు సేన విషయమై చౌదరీగారు ప్రస్తావించుచు త్వరలో దానిలోనికి పెజారటీ సంఘమునకు జెందిన 500 మందిని రిక్రూటు చేసెదరని ఇందువల్ల మంచి ఫలితములు కలిగిన యెడల 500 మందితో కూడిన రెండవజట్టును చేర్చుకొనెదరని, ఈ విధముగా సేనలో పెజారటీ సంఘమువారి సంఖ్యను హెచ్చించెదరని చెప్పిరి. హైదరాబాద్. సేనలో యిప్పుడు 18,000 సైనికులుండిరని, దానిని తగ్గించెదరని ఆయన చెప్పెనా. జనరల్ ఎల్‌ద్రూస్ వెళ్లిపోయిన తరువాత అనుభవజ్ఞుడగు అధికారిని తాము నియమింప గోరుచుండిరనిరి. సంస్థాన సైన్యమును యూనియను సేనలో కలిపివేయు విధానము ప్రభుత్వముల అధిష్ఠాన వర్గములు విచారణ గావించుచుండిరనిరి.

డి. ఆర్. ప్రధాన్‌కు కొత్త ఉద్యోగం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 27. హైదరాబాదు సంస్థానంలో ఎక్సిమనలు సివిలు పరిపాలకుడుగానూ, ఆర్థిక సభ్యుడుగానూ ఉంటున్న డి ఆర్. ప్రధానును భారత ప్రభుత్వ సంస్థాన శాఖవారు విశాల రాజస్థాను యూనియను సలహాదారుగా నియమించారు. ఆయన రేపు హైదరాబాదు వదలి వెళ్లవచ్చును. చారిత్రక దశలో హైదరాబాదు సంస్థానానికి ప్రధానుచేసిన అదపాదైన సేవకు ఈ నూతనపదవి తగి ఉన్నదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

మేనేజింగు ఏజన్సీలు హైద్రాబాదు ప్రభుత్వవశము

హైదరాబాదు, మార్చి 27. ప్రభుత్వమువారు నూటికి 50 034 వంతులకంటె హెచ్చు వాటాధనము పెట్టుబడిపెట్టియున్న ప్రయివేటు కంపెనీల మేనేజింగు ఏజన్సీలను తమ అధీనము గావించుకొన్న హైదరాబాదుప్రభుత్వమువారునిశ్చయించియున్నారని భారత యునైటెడ్ ప్రెస్ వారికి తెలియుచున్నది.

ప్రభుత్వం వారికిట్టి అధికారమిచ్చు నిబంధన త్వరలో జారియగును. కీలక పరిశ్రమలను జాతీయము గానించుటకై ప్రభుత్వమువారు యిదివరలో 28 చర్యలు గైకొనిరి. ఇది ఇరువది నాల్గవది.

శరణాగతులకు మేజర్ జనరలు చౌదరీ హామీ

హైదరాబాదు, మార్చి 27: మిలిటరీ గవర్నరు మేజర్ జనరలు చౌదరీ నేటి ఉదయము హైదరాబాదు నగరమునందలి శరణాగత శిబిరములను దర్శించిరి. వారు శరణాగతులను కలిసికొని వారి కష్టనిష్ఠురములను వారి ముఖతః వినెను. హైదరాబాదులో నుండగోరువారిని సంస్థానమును వదలివెళ్ళకలెనని బలవంతపెట్టరని మిలిటరీ గవర్నరు స్పష్టముచేసిరి.

విద్యార్థుల ఆమరణ నిరశన దీక్ష

రామానంద తీర్థతో ఆలీయవార్ జంగ్ చర్చ

హైదరాబాద్, మార్చి 27. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నవాబ్ ఆలీయవార్ జంగ్ బహదూర్ నేడు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారిని కలుసుకొని ఇంటర్మీడియేటు పరీక్షకు సప్లమెంటరీజాబితా ప్రకటించాల్సిందని కోరుతూ యిద్దరు విద్యార్థులు ఆ మరణనిరశనవ్రతం పూనటంవలన ఉద్భవించుచున్న క్లిష్టస్థితిని గురించి చర్చించిరి. యిద్దరు విద్యార్థులు నిరశనవ్రతం ప్రారంభించి నేటికి నాల్గవ దినము.

మిలిటరి గవర్నరు చౌధరిగారు నేటి ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో విద్యార్థుల నిరశన వ్రతాన్ని గురించి ప్రస్తావించి విద్యార్థులు యిటువంటి చర్యలకు పూనుకోవటం వలన విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ తగ్గిపోగలదని చెప్పిరి.

దొంగతనంగా బియ్యం రవాణా

నిడదవోలు, మార్చి 26. రాజమహేంద్రవరమునకు దొంగతనముగా రవాణా చేయబడుచున్న 350 బస్తా బియ్యంను నిడదవోలు వర్తక సంఘం వారున్ను శ్రీ కందిగొండ భానుమూర్తి గారున్ను పట్టుకొని పట్టే శాఖాధికారులకు స్వాధీనపరచిరి. (స్వ. వి.)

లండను, మార్చి 27: ఆటంబాంబు నిర్మాణమునకు బ్రిటనుకు అతి అవసరమైన యురేనియమ్ మృత్తిక కొంటులో ఒక బొగ్గు గనియందు దొరకినట్లు సంకేత గ్రాఫిక్ పత్రిక నేడు ప్రకటించినది. పరిశుద్ధము యిది శాస్త్రజ్ఞులకు పంపబడెను. యురేనియమ్ మృత్తికనంతను తాము కొందుమనీ, వలస ప్రాంతములందలి గనులను త్రవ్వు విషయమున తాము సహాయపడుదుమని ప్రభుత్వ సప్లయిశాఖ తెలిపెను.

రెండు నెలలో జనరల్ ఎల్‌ద్రూస్ ఉద్యోగవిరమణ

మేజర్ జనరల్ చౌదరీ ప్రకటన

పాకిస్తానుకు పారిపోవాలనుకున్నమాట అబద్ధం

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, మార్చి 27. నేటి పూర్వాహ్నం పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదు సంస్థాన మిలిటరీ గవర్నరు మేజరు జనరలు జె.ఎన్. చౌధరీ, హైదరాబాదు సంస్థాన సైన్యాలకు నాయకుడుగా ఉండిన మేజరు జనరలు ఎల్‌ద్రూస్ త్వరలోనే తన పదవి వదలుకుంటాడనీ, ఈ పని రెండుమాసాలలో జరగవచ్చుననీ అన్నారు. భారత సైనిక శాఖ సలహాదారే సంస్థాన సైన్యాలకు కూడా సలహాదారు అయినట్లయితే పూర్వ పుష్ఠితి తిరిగి ఏర్పడుతుందనికూడా ఆయన అన్నారు.

మేజరు జనరలు ఎల్‌ద్రూస్ పాకిస్తాను పారిపోవ ప్రయత్నించినట్లు కొన్నిపత్రికలలో ప్రకటితమైన వార్తలను ఆయన తోసిపేస్తూ ఈ విధంగా అన్నారు "ఆయన పాకిస్తాను పోవడానికి నా అనుమతి ఎన్నడూ కోరలేదు. కాగా తన పిల్లలు పాకిస్తానులో ఉన్నారని చెప్పేవాడు. దానికి నేను ప్రస్తుత పరిస్థితిలో ఆయన హైదరాబాదు వదలడం పొసగదని చెప్పాను. ఆయనకూడా, తనతో అవసరమున్నంతవరకూ తాను హైదరాబాదులోనే ఉంటానని నాకు మాట ఇచ్చాడు. ఒకవేళ ఆయన పాకిస్తాను వెళ్లడానికిగాను పాస్‌పోర్టుకొరకు దరఖాస్తు చేశాడేమో నేను చెప్పలేను. అంతమాత్రాన ఆయన పాకిస్తాను పారిపోవ ప్రయత్నించినట్లు కాదు. ఆయన మారుపేరుతో పాస్‌పోర్టు కొరకు దరఖాస్తు పెట్టాడన్నమాట అబద్ధం."

హైదరాబాదు సంస్థాన సేనాపతి అయిన మేజరు జనరలు ఎల్‌ద్రూస్‌పై యెట్టి అభియోగాలూ లేవనీ, హైదరాబాదుకు ఆయుధాలు చేరవేయడానికిగాని రజాకార్ల శిక్షణకుగాని ఆయన బాధ్యుడు కాడనీ, ఈ విషయాలలో ఆయన అప్పటి సమయంలో హైదరాబాదు మంత్రివర్గముగావున్న వ్యక్తుల ఆదేశాలను అమలు జరిపాడనీ మేజరు జనరలు చౌధరీ చెప్పారు.

హైదరాబాద్ సైన్యంలోకి హిందువులనుండి 500 మంది కాంటెంటెంట్సును తక్షణం తీసుకొనవలెననీ, కొన్నిమాసాల తర్వాత మరి 500 మందిని తీసుకోవలెనని ఆలోచింపబడుచున్నదని చౌధరీగారు చెప్పిరి హైదరాబాదు సైన్యంలోని మత నిష్పత్తిని సమ్మదిగా సరిదిద్దవలెననిరి. ఎందుచేతనంటే కొత్తగా చేర్చుకోబడినవారు శిక్షణపొందుటకు కొంతకాలం పట్టగలదు.

హైదరాబాద్ సైన్యంలో ప్రస్తుతమున్న మతవిమృత్తి కాంటెంటెంట్సులో 11% మంది హిందువులు. నాకాంటెంటెంట్సులో 96% మంది హిందువులు. సుమారు సిబ్బందిలో దాదాపు 60% మంది హిందువులు అని చౌధరీగారనిరి.

హైదరాబాద్ సైనికబలాన్ని తగ్గించుటనుగురించి ప్రస్తావించి, అక్టోబరు ప్రారంభానికి సంస్థానసైనికబలం 9300కి తగ్గించుట మనగలదని ఆశించుచున్నాననిరి. సంస్థానసైనికబలం ప్రస్తుతం 11500 మంది. హైదరాబాద్ సైనికబలం భారతసైనికబలంలో కలిపివేయబడుతుందా అని అడుగగా ఆవిషయం ప్రభుత్వ ఆలోచనలో లేదనిరి. ఈవిషయం భారతప్రభుత్వ ఆలోచనలో నన్నదనీ యింతకుమించి తానేమీ చెప్పలేననీ చౌధరీగారనిరి. పాకిస్తాన్‌లో హైదరాదాద్ ఏజెంట్ జనరల్‌గానున్న ఎ. కె. ముస్తాక్ డిస్మిస్ చేయబడెనని చెప్పిరి. ఎ. డి నగర్వాలాగారు ప్రత్యేకంగా కొన్ని విషయాలకు సంబంధించి దర్యాప్తుజరుపుటకు హైదరాబాద్ వచ్చినారనీ, 8 నెలల కాలం పోగానే వీరు తిరిగి బొంబాయిలో తన ఉద్యోగాన్ని స్వీకరించెదరనీ, చౌధరీగారనిరి. ఈతని స్థానంలో వేరొక బొంబాయి అధికారిని యిచ్చవలసిందిగా తాను యిటీవల బొంబాయి వెళ్లినప్పుడు హోంశాఖ మంత్రి మొరార్జీ దేశాయ్‌ని కోరినానని చెప్పిరి. భారత ప్రభుత్వంలో భూమిస్తు చట్టనిపుణుడు ఒకడు అన్యశుడుగా సంస్థానంలో భూమి సంస్కరణల సంఘం ఏర్పాటు చేయబడుననిరి. సయ్యద్ కాశీంరజ్వీ, లాయకాలీ మంత్రివర్గ సభ్యుల విచారణ విధానమును గురించి యింకా ఎటువంటి నిర్ణయం జరుగలేదనిరి సంస్థానంలో కష్టమ్సు నాకాలను రద్దు చేయుటను గురించి సంస్థాన ప్రభుత్వానికి, భారత ప్రభుత్వానికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలేమీ జరగటం లేదని చెప్పిరి.

రజాకార్ దోపిడీల వలన నష్టపోయిన ఆస్తులకు పరిహారం ఇవ్వవలసిందిగా చుట్టుపక్కల నున్న రాష్ట్ర ప్రభుత్వాలేమీ హైదరాబాద్ ప్రభుత్వాన్ని కోరలేదనీ, ఒకవేళ ఏదైనా అడిగినప్పటికీ యిందుకు ఒప్పుకోవటం హైదరాబాద్ ప్రభుత్వానికి సాధ్యంకాదని చెప్పిరి. ప్రభుత్వ వైద్యశాఖ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా, నవాబ్ సలార్ జంగ్ ఎస్టేటు నిర్వహణాధికారిగా నియమించబడెననిరి.



OUTSTANDING BRANDS OF KERALA SOAPS

35,00,000

SOLD ANNUALLY

కల్పనకంటె యదార్థమే విచిత్రముగా నుండును. అవును. పైన చూపినట్టి దిగ్భ్రమగొల్పు అమ్మకపు అంకెలు కేరళ ప్రాడక్టుల నాణ్యమును వేనోళ్ల చాటును. అది కేరళ అయినదో, దాని సమ్మకమైన నాణ్యతగురించి మీరు నిశ్చయముగా నుండవచ్చును.

KERALA SOAP INSTITUTE,

CALICUT.

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథ కవి రచించిన ఉత్తమ ద్విపదకావ్యము, ధార్వాడ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్ష, పురాతన, వాద మహిమ, పర్వతములు అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత విశిష్టముగ ఈగ్రంథము ఇదివర కెవ్వరును ప్రచురించియుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికగూడ కలదు. వెల రు. 5/- (ప్యాకింగు, పోస్టేజి రు. 1-4-0)

ఆంధ్రగ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు.

దువ్వెన భయం

తలవెంట్రుకలు రాలిపోతుందనే భయంతో సాధ్యమైనంతదాకా కేశరాజీని దువ్వుకొనసాహసించని స్త్రీలలో మీరూ ఒకరా? జ్ఞాపకం ఉంచుకొనండి—మీవెంట్రుకలు ఊడిపోడం దువ్వటంవల్ల కాదు - రోమకూపాలు పుష్టిగా లేనందువల్ల! జబాకుసుం వాడి, ఈ రోమాంకురాలు పుష్టిగా పెరగనివ్వండి. అది కేశదామాలను ఆరోగ్యవంతంగా పోషించుకొరకు ఓషధులతో తయారు చెయ్యబడ్డది. దెబ్బై ఒక యేళ్లుగా లక్షలాదిని అది సంతృప్తి పరచగలిగింది.



అసలురకం పొందుటకు కృషిచెయ్యండి

బాకుసుం

బలవర్ధక గుణాలుగల కేశతైలము.

సి. కె. సెన్ & కం., లిమిటెడ్,

జబాకుసుం హౌస్: కలకత్తా, 12.

బ్రాంచి:—29, కురుటోలా.

జెక్ వ్యాపార సంధి

మంగళవారం జరుగును

న్యూఢిల్లీ మార్చి 28 భారత జెకోస్లావేకియాల మధ్య మార్చి 9 తేదీని ఒక వ్యాపార సంధి జరుగుతుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది

జెకోస్లావేకియా ప్రధాన ఇండియాలోని జెక్ కార్జిడీ అధ్యక్షుడు డా॥ ఓహెల్గార్ గారున్నూ భారతంతరఫున వ్యాపార మంత్రిత్వశాఖ కార్యదర్శి, సి. సి. దేశాయిగారున్నూ ఒడంబడికపై సంతకాలను చేస్తారు.

జెకోస్లావేకియా యంత్రాలను, ఇతర పారిశ్రామిక వస్తువులను భారతానికి సరఫరా చేస్తుంది. వీటికి బదులుగా భారతం అభ్రకాన్ని, మంగనీసు ముతక లోహము, పత్తి పెనగ నూనెలను సరఫరాచేస్తుంది.

భారతం వ్యాపారసంధిని జరుపుతున్న మొదటి "ఇనుపతెర"లోని దేశం జెకోస్లావేకియా. గత వేసవికాలంలో జెకోస్లావేకియా సాంతిక సమితి ఒకటి భారతాన్ని దర్శించి ఇక్కడ పరిశ్రమలను స్థాపించడంలో సహాయంచేస్తామని వాగ్దానం చేసింది (గ్లోబ్)

జెక్ మిలిటరీ సమితి నాయకునిపలాయనం?

లండన్ మార్చి 2 బెర్లిన్‌లోని జెక్ మిలిటరీ సమితిలోని అట్టాచీ, లెఫ్టినెంట్ కర్నల్ ఎమిల్ బుసీనా పశ్చిమప్రాంతానికి పారిపోయాడని జర్మన్ ఆధారం నుండి తెలుస్తున్నది భార్యతో కలసి ఫ్రాన్సుకు వెళ్లిన సమితివాయకుడు జనరల్ డాస్టిచ్ తనపదవికి రాజీనామాచ్చాడని తెలుస్తున్నది (గ్లోబ్)

ఆగ్నేయాసియా సాంస్కృతిక సమావేశం

సింగపూర్‌లో జరుగును

సింగపూర్, మార్చి 28 జూలైమాసంలో సింగపూర్‌లో ఆగ్నేయాసియా సాంస్కృతిక సమావేశం మూడు దినాలు జరుగుతుంది భారత పలసమితి కార్యదర్శి టి కె స్వామినాథన్‌గారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు

ఆగ్నేయాసియా ప్రజలకు సాంఘిక విద్యా ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను కలుగచేయుటమే ఈ సమావేశపు లక్ష్యమని స్వామినాథన్‌గారు చెప్పారు జీవితంలో కళలకున్న స్థానము జాతుల ఐక్యతకు సంస్కృతి ఉపయోగ యాత్రలు అంతర్జాతీయ సామరస్యానికి ఆటలు ఆగ్నేయాసియాలోని శిల్పాలు చైనీయుల నాగరికత ఆధునిక జీవితంపై దాని ప్రభావంవంటి విషయాలపై చర్చలు జరుగుతాయి.

సమావేశంతోపాటు ఖాలీస్ ఇండియన్ నృత్యప్రదర్శనలు ప్రాచ్యశిల్పాల ప్రదర్శనాలు కూడా జరుగుతాయి

భారతం చైనా ఫిలిప్పైన్స్ ఆస్ట్రేలియా న్యూజీలాండ్ ఫీజీ ఇండోనీషియా సయాం బర్మా సిలోను దేశాలవారి ప్రతినిధులు పాల్గొంటారని తెలుస్తున్నది గ్లోబ్

సింగపూర్ గాంధీ స్మారకనిధి

సింగపూర్ మార్చి 28 అనుకున్నదానికంటె అధికంగా సింగపూర్ గాంధీ స్మారక నిధికి విరాళాలు వచ్చాయి మొత్తము విరాళాలు సుమారు 100,000 రూపాయలకు ఉన్నాయి కొందరు పెద్ద మొత్తాలను విరాళమిచ్చారని నిధి అధ్యక్షుడు ఆర్ జుమాఖాయ్‌గారు ప్రకటించారు

స్మారకచిహ్నాన్ని నిర్మించడానికి సరసమైన రకు తగిన ప్రదేశాన్ని ఉపయోగించనని జుమాఖాయ్‌గారు ఆశ పడ్డారు సింగపూర్ ప్రభుత్వాన్ని కోరారు గ్లోబ్

మలయాకు బ్రిటన్ విరాళం

లండన్ మార్చి 28 బ్రిటిష్ ప్రభుత్వం వచ్చే కొద్ది దినాలలో కొంత ధనాన్ని మలయా కాలనీకి బహుమతిగా ఇస్తూ ప్రకటన చేస్తే పనిచేసే నగరంలో ఉన్న దళములపై కలసి కార్యాలయం ఈ రోజున వ్యాఖ్యానం నిరాకరించింది కనుక సుస్థితిలోప్యము కారణంగా మలయాకైన రక్షణ వ్యయం లో మలయా ప్రభుత్వానికి కొంత రకు తోడ్పడడానికై ఈ బహుమతి చేయబడుతుందని తెలుస్తున్నది గ్లోబ్

బ్రిటిష్ట్రెజరీప్రతినిధికి మాడ్రిడ్ ఆహ్వానం

లండన్ మార్చి వ్యాపార సంబంధ ఇన్స్టిట్యూట్ ఆహ్వానాన్ని మన్నించి చర్చకుగాను ట్రెజరీప్రతినిధి ఒకరు స్పెయిను మాడ్రిడ్‌కు వెళతారు ఎకమిక్ సహకారాన్ని అభివృద్ధి చేయడానికి లండన్‌లోని బ్రిటిష్ రాయబారి మాడ్రిడ్‌లోని బ్రిటిష్ కార్యాలయంద్వారా తిరిగి ఆహ్వానించాడు కలిగిందే (గ్లోబ్)

పోర్టోరికో స్వాతంత్ర్యం

అమెరికా వైఖరి

హవానా, మార్చి 27: పోర్టోరికన్ కొన్ని వర్గాలవారు తమ దీవికి అమెరికానుంచి విముక్తి కోరుతున్నారు. వీరి కోరిక అస్వతంత్ర రాజ్యాల అంతర అమెరికను కమిషనువారి మహాసభలో చర్చించబడుతుంది. ఈ మహాసభ రెండు వారాలుగా అమెరికా ఖండాలలోని పలసలను గురించి చర్చలు జరుపుతున్నది.

పోర్టోరికో స్వాతంత్ర్య సమస్యను గురించి చర్చించడానికి ఆరుగురు జాతీయ కేయబడిన ఉపసంఘం ఆరుగంటలసేపు రహస్య సమావేశం జరిపి ఏ నిర్ణయానికి రాలేకపోవటంవల్ల ఈ సమస్య మహాసభలో చర్చకు వస్తున్నది. ఈ విషయమై ఉపసంఘంవారు రెండుసార్లు సంగ్రహ చర్చలు జరిపి అనంతరం మహాసభవారికి నివేదిస్తారు.

పోర్టోరికో వెస్టిండీసు దీవులలోని ది 1899 లో స్పెయినుతో అమెరికాతో జరిగినయుద్ధ అనంతర స్పెయిను ఈ దీవిని అమెరికాకు ఇచ్చివేసింది ఇక్కడి జనాభా 20 లక్షలకుపైగా ఉన్నారు ఇందులో నూటికి 75 మంది స్పానిషు జాతివారు మిగిలినవారు రంగుజాతులవారు

గత రాత్రి సమావేశ సూచి అధికార ప్రకటనలు జరగలేదు అమెరికా ఈ మహాసభలో పాల్గొనడంలేదు

పోర్టోరికో స్వాతంత్ర్యవాదులు ఇచ్చేవి రాలను పుచ్చుకొని అంతర అమెరికా స్థానాలకు అమెరికను స్టేట్సు స్థానిక సంఘ కార్యవర్గంవారి నివేదిక అదేవరకూ చర్చ జరుగకుండా నిలిపి ఈ చాలని ఒక తీర్మానం తయారు చేయడానికి ఉపసంఘం కొందరిని నియోగించింది

షాంఘైలో అక్రమ అరెస్టుల నిషేధం

షాంఘై మార్చి 27 చైనా ప్రధాని హోయి గ్చిన్ ప్రజలస్వేచ్ఛను కాపాడవలసిన ఆవశ్యకతను వివరిస్తూ షాంఘై పోలీసులను అక్రమ ఎరెస్టులు చేయద్దని ఆజ్ఞాపించాడు న్యాయచట్టాన్ని అనుసరించి న్యాయాధికారులు పోలీసువారూ ఎరెస్టులు చేయాలనీ, యి పరలో చట్ట నియమాలు సరిగా పాటించబడని కారణచేత అక్రమ ఎరెస్టులు జరిగిన నీ యిక మందు అట్టి చర్యలు నివారించబడునని చైనా ప్రధాని పెచ్చరించాడు

ఆస్ట్రేలియాలో పెద్దపెట్టున సమ్మె ప్రమాదం

సిడ్నీ మార్చి 27 ఆస్ట్రేలియన్ కర్మాగారాలు కాయకులపు పార్టీకి ప్రభుత్వము ప్రాధాన్యత్ తేయుచున్నందుకు అమృతి నూచక గా ఆస్ట్రేలియాలోని కీలక పరిశ్రమలయ దలి కార్మికులు సమ్మె చేసి ప్రధానిమంత్రులు చేయు కానచ్చి నప్పి యుద్ధం తటస్థించి చోరస్యాను ఎదర్థించెదనని పార్కి అన్నాడు ను సేరముపై అతడగొట్టుచేయబడు రేపు విచారి పబడుచున్నాడు

పర్షియాలోని రష్యను కార్యాలయముల మూసివేత

పర్షియా అధికారుల మౌనం

టెహరాన్ మార్చి 27 సోవియటు రష్యావారు పర్షియాలోని తమ కాన్సులేటులను మూసివేస్తున్నారన్న వార్తపై పర్షియా ప్రభుత్వం మౌనిగా కాదని గాని వ్యాఖ్యానిని చ నిరాకరించి ది

పర్షియాలో వి తము కాన్సులేటులను మూసివేస్తామని రష్యావారు మార్చి 20 పర్షియా ప్రభుత్వానికి హెచ్చరిక చేసినట్లు మ్మదగిన వార్తలు చెప్పవి ఇప్పటికే తబ్రీజ్ మెషెడ్ దేశాన్న రష్యా కాన్సులేటులు మూసివేసి ప్రయాణానికి సిద్ధంగా ఉన్నట్లు టెహరానకు వార్తలు చేరుతున్నవి సోవియటు రష్యాలో పర్షియావారి కాన్సులేటు ఒకటేఉంగా, పర్షియాలో సోవియటువారు 12 కాన్సులేటులు చుట పొర్వర్య ఒడంబడికలకు విరుద్ధ కనుక వాటిని వెనకకు తీయవలసిందని మాస్కోలోని పర్షియా ప్రభుత్వ రష్యా ప్రభుత్వాన్ని కోరింది

బ్రిటన్‌లో విడాకుల సంఖ్య

లండన్ మార్చి 26 ఇక్కడ ప్రచురించబడిన లెక్కలనుబట్టి 1948 లో విడాకులు తీసుకున్న వారి సంఖ్య అంతకు ముందు త్రైమాసంలో సంభవించిన విడాకుల సంఖ్యకన్న 30 90 శాతాలు అధికం 8 20 719 మంది భర్తలకు విడాకులు ఇచ్చారు 50 భార్యలకు విడాకులు ఇచ్చారు (గ్లో)

గవర్నమెంట్ విప్ నియామకం

ప్రభుత్వ చర్యపై ప్రశ్న పరంపర

మద్రాసు, మార్చి 28: మద్రాసు శాసన సభా సభ్యులు బెజవాడ గోపాలరెడ్డిగారు కలాంగారి ప్రశ్నకు సమాధానముగ ప్రభుత్వ విప్‌కు శ్రీ మాగంటి బాబీసీనుగారికి జీతం ఏమీ ఇవ్వడం లేదనియు, వాహనసౌకర్యం నిమిత్తం రు 150 అలవెన్సు ఇచ్చుచున్నారనియు చెప్పిరి.

ఇస్మాయిల్ గారు: పశ్చిమబెంగాల్‌లోనూ 750 లు చీఫ్‌విప్‌గారికి ఇచ్చుచున్నారని, అది వారి చాలలేదన్న సంగతి కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగారికి తెలియునా?

స:-బెంగాల్‌లో ఇస్తున్నారని తెలుసునుగాని అదెచాలదేమో తెలియదు కేంద్ర ప్రభుత్వంలో ఉపమంత్రిగారు మున్నారు చిప్పగా

శ్రీ విశ్వనాథం ప్రభుత్వం వారు ఏ శాసన ప్రకారం ఈ ఉద్యోగాన్ని ఇచ్చారు?

ఏ శాసన ప్రకారమియ్యలేదు ఇతర రాష్ట్రాల వారితో ఉత్తరప్రత్యుత్తరాలు చేస్తున్నాము స్పీకరు గారికి వివరాలు సంప్రదిస్తున్నాము శాసన సభా కార్యక్రమం సరంగా నడిచేటానికి స్పీకరుకు ప్రభుత్వానికి మధ్య సారథిగా ఈ ఉద్యోగం చేశాము

రజాఖాన్‌గారు కడపలో మాట్లాడే భ్యులపేర్ల ఇవ్వడమేగాక ఇతర సాకర్యాలేవైనా ఉన్నాయా అయిన చేసేవి?

స ఇంకా అవన్నీ ఆలోచనలో నున్నవి

శ్రీ బ్రహ్మానందరెడ్డి —దీని కేమైనా స్టాట్యుటరీ శాసనము ఉన్నదా? లేకపోతే ఆ ఉద్యోగం ఇవ్వడంలో ప్రత్యేక అర్హతలేమి?

స —స్టాట్యుటరీ శాసనము లేదు 1920 47 మధ్య సెంట్రల్ అసెంబ్లీలో గా కుమేల జీతం మీద చీఫ్‌విప్ ఉండేవారు

మజీద్‌గారు —ఇతరచోట్ల జీతాలు ఇస్తూంటే ఇక్కడకూడా ఎందుకు ఇవ్వరాదు?

ప్ర —వీరి కిదిచాలు అని ప్రభుత్వం అనుకున్నది

శ్రీ మణిగారు విరుగేమో నిర్వచించకుండా ఈ భలో చెప్పకుండా ఉద్యోగం నియమించే అధికారం ప్రభుత్వానికి ఉన్నదా?

స ఈ నిమయమై ఇతర రాష్ట్రాల వారితోను ఇక్కడ అధ్యక్షులతోను ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవి

అన్వర్ సాహెబ్‌గారు —మంత్రులు పదవ ఒకగద్దె ఇచ్చిన వారు మంత్రులతో సమాన జీతంకూడా ఇవ్వడ పర్మ కాదా? (నవ్వు)

ఎ—అ గదిలో 37 లో నేను కూర్చోవాణ్ణి గాకపోతే సౌకర్యభత్య ఇస్తే చాలు ననుకున్నాను

శ్రీ కాళేశ్వరరావు —లెజిస్లేచరుపార్టీ చీఫ్ విప్ ఎన్నికోబడి వాడా లేక ప్రభుత్వ నియమితుడా?

స —ఇది ప్రభుత్వ విప్ నకు సంబంధించిన వ్యవహారం శాసనసభకు సంబంధించినది కాదు

స స్టాట్యుటరీ శాసనము అవసరములేదని మంత్రిగారన్నారు శాసనం అవసరంలేకుండా ఈ ఉద్యోగ ఇచ్చివెయ్యొచ్చునా?

స గవర్నమెంటుతీర్మానం లో చేర్చినాము కాని వ్యయ భి లేనందున చర్చకు ఆస్కారం లేకపోయినది

రజాఖాన్‌గారు ఈ సభలోని కాంగ్రెసు సభ్యులెవరైనా ఆయన మాట విన్నట్టు మాట అన్నా ఉండగా మంత్రులైన సభ్యులపై ఆయనకేమైన కంట్రోలు ఉన్నదా (నవ్వు)

ఎ ఎవరికైనా కంట్రోలు అనేమాట కేసేలేదు సలహాకమిటీలలో సభ్యులను పెయ్యాలంటే బిల్లులో సంప్రదించి సభ్యుల మన్నాడి గడ లోన సౌకర్యం నిమిత్తం ఆయన్ను నియమించాము

మాంగారు పార్టీ విప్ గా కూడా ఆయనకేమైన గుట్టుగుండా?

కార్యదర్శి సంజీవరెడ్డిగారు ఇక్కడే ఉన్నారు అడగండి

శ్రీ దిమత్తి రామస్వామి గవర్నమెంటు విప్ ఉద్యోగంకూడా 1947 లో ఇస్తే దలిపోయేదేమో?

స వెనకటికి అనువర్తింప చేసినట్టు లేదు (నవ్వు)

శ్రీ రామస్వామి స్టాట్యుటరీ కానకు ప్రత్యామ్నాయంగా స్టాటెంటరీ డిమాండులో వారి అలవెన్సు చేర్చివేసి నరిపోతుందనుకున్నారా

స స్టాట్యుటరీ శాసనము అవసరములేదు స్టాటెంటరీ డిమాండులో వారి కి చేర్చబడినది

శ్రీ విశ్వనాథం గారు విప్ ఉద్యోగం కార్యవర్గంలో భాగమా?

స భాగమే

శ్రీ కాళ్ళకూరి రావు: చీఫ్ విప్ గవర్నమెంటు విప్‌గా యాలనే నిబంధనున్నదా?

స:- ఈ రెండూ ఒక్కరుగానే ఉండాలనటం ఇది కాక తారీయం.

ఇప్పుడు యి ఫ్ అసిస్టెంట్ విప్‌ను ఎంపిక్కన్నా చేయదలచారా?

స:- కొన్నిలుకని డెప్టిబిప్‌ను నేర్పాడుకున్నాముగాని ఆ ఆలోచన మానేశాము.

బుర్రోగండెడ్డి: వీరి అధికారాలేమి? విధులేమి? జీతంఏమి?

స:-జీతంలేదు భత్యంక్రింద రు 150 మాత్రం ఇస్తున్నాము. విధులూ, బాధ్యతలూ ఆలోచిస్తున్నాము.

వి ఎం రామస్వామి మొదలియారుగారు వాహనపు భత్యాని తోడు వాహనయోగంకూడా ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా? (నవ్వు)

వాహనపు భత్యం ఇస్తే వాహనం అక్కరలేదనుకున్నాము. (నవ్వు)

మజీద్‌గారు అయితే డిప్టి విప్‌ను ప్రతి తెంగోంచి పెయ్యకూడా బాగుంటుంకదా! (నవ్వు)

స అభిప్రాయ భేదం ఆ ఉద్యోగం కూడా గవర్నమెంటు పక్షం వారికే ఉంటుంది

శ్రీ కాశాచారి ప సేమీ నిర్ణయించకుండా ఉద్యోగ చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నదా?

వేరేప్రశ్న

హుస్సేన్‌గారు ఎం ఎల్ ఎ జీతం గాకుండా ఈ జీతం వేరుకదా!

స అవును

కందిస్వామిపిళ్లగారు మరు ఉద్యోగం ఇచ్చేసి తర్వాత పరిచూపిద్దాం అనుకున్నారా?

సమాధానంలేదు

ఆర్ వి స్వామినాథన్‌గారు సభ్యులకు ఇవ్వడమేగాని వేరే పనిలేదా?

పని నిర్ణయానికి ఆలోచిస్తున్నాము

మునగాల పట్టాభిరామయ్య పార్టీ చీఫ్‌విప్ గవర్నమెంటు విప్ అయి పోతారా?

స అది మెజారిటీ పార్టీ నాయకుని అభీష్టానుసారం గా ఉండగలదు

ఉరవకొండ నీటి కొలాయిల స్కీము

మంత్రులవద్దకు, రాయబారము

మద్రాసు మార్చి 28 శ్రీ నీలం సంజీవరెడ్డి జి వెంకటరెడ్డి, కల్లూరు సుబ్బారావుగార్లు ఆధ్వర్యమున, ఉరవకొండ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ సంబా రాయుణ్ణి కొంతమంది బోర్డు సభ్యులను పబ్లిక్ హెల్తు పబ్లిక్ వర్క్సు లోకల్ బోర్డు ఆర్థిక శాఖ మంత్రుల ద్దకు రాయబారార్థముగా పంపి ఉరవకొండ నీటికొళాయి స్కీమ్‌కు సంబంధించి పరిశోధనలు పరిపూర్తి అయి వెంటనే పైస్కీమును జరిపించవలసినదిగాను, నీటికరువుచే బాధపడు ప్రజల దుస్థితిని మన్నించవలయునని కోరి రంగతులన్నిటిని మంత్రులకు సాకల్యముగా వివరించారు కాబట్టి లిస్టులో ఉరవకొండ పేరు చేర్చి పనిజరిపించుటకు పుత్తగవులు చేయుదుమని చెప్పి ఇదిగాక సతకల్లును విగ్యచ్ఛిత్తిని పురవకొండ పరకు పస్లయిచేయుటకు పరిశోధనలు జరిపించుటకు హామీ వాగ్దానము చేసినారు

ప్ర. జా. స నుండి రష్యావైదొలగవచ్చును

లండన్ మార్చి 27 వచ్చేమాసంలో జరిగే ప్రపంచజాతుల సభ సమావేశంలో రష్యా సోవియట్ ఉగ్రవాదులు పొల్లనడం ఆపి వ్యాం కొవచ్చునని కొన్ని పత్రికలు సూచిస్తున్నాయి ఒక రాష్ట్రీయ వార్తాపత్రిక ఇలా వ్రాసింది నరాలయుద్ధపు ప్రచారకేంద్రగా ప్రపంచజాతుల భ తిగింతరకు ఉపయోగి పబడింది లేదా అనే విషయాన్ని మార్షల్ స్టాలిన్ ఇప్పుడు పరిశీలిస్తున్నాడు

సోవియట్ ఇట్టి చర్యను తీసుకొనడానికి నిశ్చయించినచో యెడల అట్లాంటిక్ సంధి ప్రపంచజాతుల ప్రణాళికకు విరుద్ధంగా ఉన్నదనీ అగుపడ్డ ప్రపంచజాతుల భ నిరర్థకమగయుండెనని రష్యా ముంగుగా తీవ్రగా ప్రచారంచేయవలదు

సోవియట్ కూటమిని విరమించేయుట ప్రపంచ కిరణ్యాణిజము కొక నష్టం కలుగుతుందనీ ఆవాదు సోవియట్ కి భయం లేకుగా ప్రపంచజాతుల భ తనవిరుద్ధ నెరకేర్చగలదనీ పరిశీలకులు సూచిస్తున్నారు ఈ విషయాన్ని రష్యా తప్పక నిర్ణయిస్తుంది (—)

కరాచీ మార్చి 27 రాయిటర్ రాయబారగ్గ వారు నేటి రాత్రి న్యూఢిల్లీ వచ్చి యిచ్చటికి విచ్చేసిన పాకిస్థాన్ రాజధానిలో వారం రోజులు డిల్లీకి తిరిగి వచ్చుదరు ఈ రాయబారగ్గ ముకు వారు సంగ్రహ్ డేవ్

పిల్లల గుల్మ ప్లీహ, వ్యాధులకు

సిరోస్పెడు వాడండి

నమ్మకగల వ్యాధినిర్మూలిని

అత్యుత్తమ పుష్టివర్ధిని

అమృతహస్త తయారీ

అమృత్ లేబరేటరీస్ లిమిటెడ్

అమృత్ నివి గ్సు జె సుబాయి!

ఏ బరట్లు

జనరల్ డ్రగ్ స్టోర్సు మద్రాసు ౩

మణికా మేశ్వర చూర్ణం

ఇది మేహము, నిద్రాక, విస్పర్శుత, శుక్ల నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును వీర్యపుష్టిని కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు వాడినచో 20 తులముల డబ్బీ రు 2/- పోస్టేజి ప్రత్యేకము

పి. సి. ఏ. అండ్ కంపెనీ.

ఆయుర్వేదసమాజం, పెరిదేవి. (కాళ్లకూరిల్లా జిల్లా) : 7. నీలు మొదలి వీధి. మద్రాసు.

ఆరోగ్యము, బలము, దేహదార్ఢ్యత ఈ సంపూర్ణమగు ఆహార-టానిక్ వల్లనే

అటులాగే పిల్లలకు పుష్టిగల ఆధిక్యత అవుతుంది వారు చురుగా ఆరోగ్యంగా నుండాలంటే వ్యయప్రయాసతో ఈ పుష్టిని పూర్తి చేయుటకు మరియు రోగాలు రాకుండా కాపాడుటకు వారికి స్కాట్స్ ఎమల్షన్ అద్భుతము ఇది ఆహారమగాను బలకారిణి కొనియాడబడినది 70 సంవత్సరములుగా డాక్టర్లచే సిఫారసు చేయబడినది

స్కాట్స్ ఎమల్షన్‌లోనున్న పాలరూపపుపసిడి తేలిపోయే లిక్విడ్ అయిల్ వందు ఎక్కువ పుష్టి నిచ్చు కొవ్వు పదార్థములు చక్కగా తేరమారూపములోను దీనికి తోడు కాల్షియం మిల్కు బలు కూడా కలిపి ఎముకలకు పుష్టి చేయుటకు రోగకణములు రాకుండా కాపాడుటకు బలమును నిచ్చి ఆరోగ్యవంతుడగు చురుకులను కలుగును నిత్య చురుకు కుదురు కాల్షియమ్ ఫాస్ఫరస్ సమపాళ్లలో ఉండుటవల్ల హైపోఫాస్ఫైట్లకు సహాయ ఉండు స్కాట్స్ ఎమల్షన్ తల్లి తండ్రులకేగాక ముదుసలులకు కూడ చాల సహాయకారి

స్కాట్స్ ఎమల్షన్

SCOTT'S Emulsion

టోల్ పేల్ డిస్ట్రిబ్యూటర్లు:

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

కలకత్తా బొంబాయి మద్రాసు కాన్పూరు న్యూఢిల్లీ కొచ్చిన్

మీ పిల్లలకు స్కాట్స్‌ను ఇవ్వండి—వారెంత బాగా ఎదుగుతారో చూడండి!

ఆంధ్రదేశమున త్వరలో విడుదల

శ్రీ యన్.సి. & ఉమా పిక్చర్సువారి

నల్లతంబి

తారాగణం

కృష్ణన్ మధురం

సహస్రనామం. భానుమతి

ముగ్గురు వారు

Contact for N Circars, Ceded Districts Nizams and N India

Ch POORNACHANDRA RAO

C/o Famous Films Circuit Gandhinagar Bezwada



1949 ఏప్రిల్ 1 వ తేదీనుండి బెంగాల్ నాగపూర్ రైల్వేమీద ట్రైంటేబిల్ మార్పు

1949-వ సంవత్సరము ఏప్రిల్ 1-వ తేదీనుండి టైంటేబిల్‌లో అంతటను మార్పు జరుగును ముఖ్యమైన మార్పులు దిగువ తెలుపబడినవి

ప్యాసెంజరు, పార్సెల్ పటేల్ కలిసిన బండి ప్రవేశపెట్టబడుట.

ప్యాసెంజరు, పార్సెల్సు పటేల్ కలిసిన ఒకబండి ఖరగ్‌పూర్ - చక్రధరపూర్ మధ్య వచ్చును దీనిలో దాదాపు 25 మంది సెంకండ్ తరగతి, 100 మంది మూడవ తరగతి ప్రయాణీకులు కూర్చొనుటకు తావుండును ఈ రైలియుల టైమింగులు దిగువ తెలుపబడినవి —

డౌన్			అప్	
గం. ని.				గం. ని.
20-10	రోజు	ఖరగ్‌పూర్	పోజు	03-22
21-40	పోజు	తాతానగర్	రోజు	08-13
17-45	రోజు		పోజు	08-25
14-00	పోజు	చక్రధర్‌పూర్	రోజు	10-27

పై రైలియులు ప్రవేశపెట్టుటతో, నెం 18 అప్, 17 డౌన్ తాతావరకు, తాతావంకి మాత్రమే నడచును 18 అప్, 17 డౌన్ పై రైలియుల మధ్య గోంహారియా పద్ధతి కనెక్షనులు వుంటాయి.

రైలియుల ఎక్స్టెన్షన్

(a) ఇప్పుడు ఖుర్దా రోడు - రాంచి మధ్య నడచుచున్న ఫిష్ పటేల్స్ (ఇందులో 7-వ, 8-వ తరగతి ప్రయాణీకులకు వోటు కలదు) చక్రధర్‌పూర్‌వరకు, చక్రధర్‌పూర్‌నుండి విస్తరింపబడును. ఈ రైలియుల టైమింగులు దిగువ తెలిపిన విధముగా నుండును —

డౌన్			అప్	
గం. ని.				గం. ని
18-00	రోజు	ఖుర్దా రోడు	పోజు	08-20
18-50	పోజు	చక్రధర్‌పూర్	రోజు	18-10

నెం 38 అప్ డ్యుర్తి లోకల్ (నెం 40 అప్‌గా నెంబరు మార్చబడినది) పంప్‌పూరవరకు విస్తరింపబడినది.

(c) నెం 58 డౌన్ డ్యుర్తి-హౌరా లోకల్ మచాడాపుండి విస్తరింపబడినది

(d) నెం 70 అప్ మచాడా లోకల్ పంప్‌పూరవరకు విస్తరింపబడినది.

నోట — ఈ రైలియు శనివారములు నడవదు.

త్రూ ఖుర్దా రోడు-మద్రాసు ప్యాసెంజర్ సర్వీసు మానివేయుట

ఖుర్దా రోడు, మద్రాసు మధ్య ప్రస్తుతము నడచుచున్న నెం 22 అప్-32 అప్, 9 డౌన్, 21 డౌన్ త్రూ ప్యాసెంజరు రైలియు సర్వీసు 1-4-49 తేదినుండి మానివేయబడును

మద్రాసునుండి 30-3-49 తేది బయలుదేరు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే 9 డౌన్ ఖుర్దా రోడుకు బయలు విశాఖపట్టణము టౌనకు త్రూగా నడచుచు. ఖుర్దా రోడు నుండి 31-3-49 తేది బయలుదేరు బి ఎన్ రైల్వే 52 అప్ మద్రాసుకు బదులు విశాఖపట్టణము టౌనకు త్రూగా నడచును

తాతా - పాట్నా ప్యాసెంజరు సర్వీస్

నెం 88 అప్ తాతా-పాట్నా ప్యాసెంజరు తాతానుండి, ప్రస్తుతపు షెడ్యూలు కంటె 45 నిమిషములు ఆలస్యముగా అనగా 14-15 గంటలకు బయలుదేరును.

నెం 87 డౌన్, తాతకు యిప్పటికంటె 15 నిమిషములు ముందుగా అనగా 13-50 గంటలకు చేరును.

ముఖ్యమైన కనెక్షనులు

(1) నెం 13 డౌన్ బాగల్‌పూర్ - హౌరా ప్యాసెంజరు, 63 అప్ జామ్‌నగర్-పంజాబ్‌పూర్ మిక్స్‌డ్ రైలియులమధ్య కనెక్షన్ తీసివేసి వెలకొల్పబడినది.

(2) నెం 127 డౌన్, 22 అప్ మధ్య - కపడవాంజ్ కనెక్షన్ తీసివేసి వెలకొల్పబడినది

(3) అప్ & డౌన్ బాంబే మెయిల్, రాయపూర్-రాజిం రైలియుల మధ్య కనెక్షనులు, క్రొత్త టైంటేబిలులో ఏర్పాటుచేయబడినవి.

(4) నెం 11 డౌన్, 62 అప్ మధ్య (భాగల్‌పూర్ వైపునుండి వచ్చుచున్నట్టియు, ఆంధ్రా వైపు పోవుచున్నట్టియు) ప్యాసెంజర్లకు) ఖరగ్‌పూరుపద్ద కనెక్షను ఏర్పాటు చేయబడినది

(5) నెం 58 అప్ ఆంధ్రా-చక్రధర్‌పూర్ ప్యాసెంజరు, 2 అప్ హౌరా-బాంబే మెయిలుల మధ్య చక్రధర్‌పూర్‌వద్ద కనెక్షను తీసివేయబడినది.

పరిసరముల సర్వీస్

(a) నెం 80 అప్, 47 డౌన్ పాంపూర బదులు మచాడావరకును, మధ్యాడా వరకును నడచును

(b) నెం 49 అప్ పాంపూర లోకల్ మచాడావద్ద ఆగిపోవును.

(c) నెం 44 అప్ మచాడా లోకల్ (38 అప్‌గా తిరిగి నెంబరు కాబడినది) హౌరావరకు యిప్పటికంటె 3 గంటల 35 నిమిషములు ముందుగా అనగా 14-5 గంటకు బయలుదేరును

(d) నెం 54 అప్ డ్యుర్తి లోకల్ శనివారము కూడా నడచును.

పి రకములగల టైమింగులు ఆయా స్టేషను మాస్టర్లవద్ద తెలిసికొనవచ్చును. టైంటేబిల్, స్టేషను బుక్-స్టాల్సువద్ద కూడ దొరకును

అన్ని రైలియులు ఈ క్రొత్త టైమింగులను 1949-వ సం॥ మార్చి 31 ఏప్రిల్ 1-వ తేదీ అర్ధరాత్రివుండి గాని, ఆపైని సౌకర్యమైనంత త్వరగా గాని అనుసరించును

ట్రాన్సుపోర్టేషన్ మేనేజరు.

మైలాను కలుపుము
పసి బిడ్డలకు ఇష్టమైనది

ఆంధ్రవాఙ్మయ చరిత్ర
కర్త: కళాప్రపూర్ణ కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
చరిత్రపద్ధతిని, సంగ్రహరూపంలో నడిచిన సమగ్రగ్రంథము
వయ్యేండ్ల వాఙ్మయ చరిత్రకూ విశుద్ధదర్పణం
పాతచరిత్రల నన్నిటినీ ఆలోచనచేసి, పరిగా సమన్వయించి
క్రోడీకరించిన విశదమైన చరిత్ర.
కావ్యాలలోనూ వాటిలోనూ అవ్యక్తస్వరూపంలో ఉండిఉండ, నన్నయ భర్తకూ అని ఒక్క ఊపున దివ్యాకారంతో క్రొత్తపడి, వాఙ్మయ జ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన నలుబోకడలకు పాడిమిళో చూపెట్టబడిన ఉత్తమోత్తమగ్రంథము.
వెల 2 రూపాయలు తపాలాఖర్చులు 0—7—0.
ఆంధ్రగ్రంథమాల, పో. బా. 212, మదరాసు.

హరిజనాభ్యుదయ దినోత్సవము

విజయవాడ, మార్చి 24 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి కె ఎల్. నరసింహారావుగారు వ్రాసిరి.

ప్రతిసెల 30 వ తేది హరిజనాభ్యుదయ దినోత్సవము జరిపించవలసిందిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తలు వారు చేసిన తీర్మానము కెబినెట్టుకు ప్రభుత్వము ఆమోదించింది 1949 మార్చినుండి యీ సంవత్సరాంతమువరకు ప్రతి నెల 30 తేది హరిజనాభ్యుదయదినోత్సవము జరిపించవలసిందిగా మద్రాసు ప్రభుత్వము జిల్లా కలెక్టర్లకు వుత్తరువు పంపించింది కావున అన్ని జిల్లాలలోనూ యీనుండి ప్రతి నెల 30 తేదిన జరుపవలసిన హరిజనాభ్యుదయ దినోత్సవములు, ఆషాడు జరుగవలసిన హరిజనసేవా కార్యక్రమమును జరుపు ప్రకారంగా జరిపించుటలో అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలు, చురుకుగా పరిశ్రమించి జిల్లా అంతటా 30వ తేది జరుగవలసిన కార్యక్రమం నిర్ణయించుటలో స్థానిక ప్రభుత్వ ఉద్యోగస్థులతో సహకరించి కార్యక్రమము జిల్లా అంతటా జయప్రదంగా అమలుజరుగునట్లు చూడగోరుచున్నాము

ముఖ్యంగా యీ హరిజనదినోత్సవము నాడు ఉదయం పురవీధులు, హరిజనవాడలు శుభ్రపరచుట, బావులు, చెరువులు, యితర పబ్లిక్ స్థలాలలోనికి హరిజనులకు ప్రవేశము కల్పించుట, హరిజన దేవాలయ ప్రవేశము కల్పించుట ఆదిగాగల కార్యక్రమములు అమలుజరుపుటయు, హరిజనాభ్యుదయము, యీ సాంఘిక సంస్కరణావశ్యకత విషయమై గ్రామములలో సభలు, ప్రదర్శనాలద్వారా ప్రచారముచేయుట విరివిగా జరుగునట్లు చూడగోరెదము.

కృష్ణాజిల్లాలో ఏర్పాట్లు

మచిలీపట్నం, మార్చి 24 ప్రతి నెల 30 వ తేదిన హరిజన దినము జరుపుటలో ఈ మే మి చేయవలెనో నిర్ణయించుటకు మొన్న కలక్టరు ఆఫీసులో జిల్లాకలక్టరు వి. క్రొంబీగారి అధ్యక్షతన ఒకసభ జరిగెను ఈసభకు, ప్రభుత్వోద్యోగులు అనధికారులు హాజరైరి హరిజనదినమునాడు ఊరేగింపులు, దేవాలయ ప్రవేశం, హరిజనవాడల పరిశుభ్రపర్చుట, సభలు చేయుగలయని నిర్ణయించబడినది కొమిన్యూనిటి డెవిజనల్ ఆఫీసర్లు అవధికారులీయులతో సంప్రదింపులు చేయాలనియు, జిల్లాకాంగ్రెసుసంఘ కార్యదర్శులు కాంగ్రెసుకమిటీకు హరిజనదినము పట్ల సందర్భమున సహకరించవలెనని కోరుచూ నోటీసులు పంపవలెనని హెచ్చరించడమైనది.

కోర్టు ట్రాన్స్‌ఫర్

దిని తాలూకాలోని కమ్యూనిస్టులపై కేసులను విచారించుటకు చిల్లపల్లిలో ఏర్పాటుచేయబడిన స్పెషల్ సెకండు క్లాసు మేజస్ట్రేట్ కోర్టును ఖుందరుకు ట్రాంస్‌ఫరు చేయడమైనది.

తంతు కగ్రహ పరిశ్రమల కాంగ్రెస్ మహాసభ

జగదల్‌పూర్ (బస్తర్), మార్చి 24 అఖిలభారత తంతుక గృహ పరిశ్రమల కాంగ్రెస్ మహాసభను కాకినాడలో మే నెలలో జరుపుటకును, శ్యామప్రసాద్ ముఖర్జీగారిని అధ్యక్షులుగ ఆహ్వానించుటకును ఈ నెల 20 న ఇచ్చట మాస్టర్ సైలర్ వినాయక ఒంగారి అధ్యక్షతన సమావేశమయిన ప్రతినిధులు తీర్మానించిరి

సైలర్లు, చేనేత పారిశ్రామికులు, నవారు నేయువారు, దాదాపు ఉండలు చుట్టువారు, చేపల వలలు తయారు చేయువారు మొదలు నూలుదారంల్ల గృహపరిశ్రమలు నిర్వహించుకొనే వారెల్లరూ ఈ కాంగ్రెస్‌లో చేరవచ్చును.

మహాసభ జరుపుటకుగాను, కాకినాడ వాస్తవ్యులు కాలెపు సూర్యనారాయణగారు అధ్యక్షులుగా, కామిశెట్టి సూర్యనారాయణగారు కార్యదర్శిగ ఒక ఆహ్వాన సంఘము ఏర్పాటుచేయబడెను. (పి ఐ)

ఫ్రెంచిఇండియా శాసనసభ సమావేశం

పుదుచ్చేరి, మార్చి 23 ఫ్రెంచి భారతంలోని ఫ్రెంచి స్థానములు శాసనసభ నేడు తన వార్షిక సమావేశమును ప్రారంభించెను. ఫ్రెంచిఇండియా శాస్త్రీయ కమిషనర్ మస్యూర్ కెమోలీ సమావేశమునకు అధ్యక్షత వహించెను ఈ సమావేశము వెలరోజులపాటు జరుగును. ఈ శాసనసభలోని 39 మంది అసలు సభ్యులకు 32 కే హాజరైరి. ఇద్దరు కమ్యూనిస్టు సభ్యులు జైలులో ఉండుటచేత వారు హాజరు కాలేదు చంద్రనగరం స్వతంత్ర నగరముగా చేయబడుటచే తత్ప్రతినిధులు రాకపోవు రాలేదు.

కులాలవారీ ఉద్యోగాలు

అసెంబ్లీలో సభానాయకుని సమాధానాలు

చెన్నపట్నం, మార్చి 28 కులాలవారీ ఉద్యోగాలను గూర్చి సలాంగారి ప్రశ్నపై నేడు మద్రాసు అసెంబ్లీలో ప్రశ్న పరంపర వచ్చెను.

సలాంగారి ప్రశ్నకు సమాధానంగా సభానాయకులు సర్వీసు కమిషనువారు 1947-48 లో సుమారు ఉద్యోగాలలో ఏర్పడిన 900 ఖాళీలలో బ్రాహ్మణులకు వారికోటా 1/7వ మించి 400 ఉద్యోగాలు ఇవ్వబడినవి

ప - అంతవరకూ బ్రాహ్మణేతరులు తగినంతమంది రావడం లేదనేవా?

స - లేదనియే నా సమాధానం

నాగప్ప కమిషనువారు ఒక కులం వారికే ఇన్ని ఉద్యోగాలు ఎందుకు ఇవ్వాలి.

స - కమిషనువారికి దురుద్దేశ్యము లేదు. ఒక కులంలోంచి తగినంతమంది లేకపోతే మిగతా కులంనుంచి తీసుకోక గత్యంతరం లేదు

డా॥ సుబ్రహ్మణ్యం. ఈ కమిషన్‌లోని ముగ్గురు సభ్యులలో బ్రాహ్మణులెందరు?

స - బ్రాహ్మణులు ఎవరూ లేరు.

మునుస్వామి పిళ్లై ఈ సెక్షనులో ప్రభుత్వంలోనో, కమిషనులోనో తప్పు ఉన్నదని అర్థం కావటంలేదా?

స. ప్రభుత్వానికి ఈ ఉద్యోగాల్లో ప్రమేయం లేదు కమిషనువారిదీ తప్పులేదు

అన్వర్ సాహెబ్ - ఈ విషయాలన్నీ కులాలవారీ ఉద్యోగాలివ్వాలనే ఉత్తర్వు వల్లనే చెయ్యవచ్చునని అవధినంబట్టి తెలియడంలేదా?

స - లేదు. మిగతా కులాలవారు ఈ ఉద్యోగాలకు సిన్నమైనవి సంపాదించవచ్చు

ప - మజీద్ - కులాలవారీ ఉద్యోగ ఉత్తర్వును సరిగా కమిషనువారు పాటిస్తున్నారని తృప్తిపడుతున్నారా?

స - అ

రజాఖాన్‌గారు - ఎన్ని అంకులున్నిచేస్తాలు ఉన్నా, సమర్థత, ప్రతిభ ఉన్నవారిని ఎంత అణచినా, వారిపైకిగట్టా ఉంటూనన్నది యథార్థంగదా,

స - తగినంతమందే, అర్హులైనవారు ఉన్నచో ఇతర కులాలవారు తగినంతమంది కానిచో అర్హులైనవారికి ఉద్యోగాలు వచ్చును.

శ్రీ రాజమన్నార్ దెట్టి - ఇతరకులాలవారికి తగినన్ని ఉద్యోగాలు రానందున వారికి వచ్చేవరకు అర్హత యోగ్యతా లేకుండా అందరినీ సమంచేసేవరకు నియమాలన్నీ ఎత్తివేస్తారా?

స - అది సాధ్యపడదు.

ప్ర - కేంద్ర ప్రభుత్వంలోవలె ఈ నిబంధనల సడలిస్తారా?

స - వారి నియమాలు వేరు మనవి వేరు.

డా॥ సుబ్రహ్మణ్యం - సర్వీసు కమిషను ఉద్యోగాలకు వచ్చేవారి తరహా చాలా హీనంగా ఉంటోందన్నది వాస్తవమేనా?

స - అవును.

లేబర్ ఇన్‌స్పెక్టర్లు

పాపు అసిస్టెంట్ల చట్టంక్రింద 184 మంది అసిస్టెంట్ లేబరు ఇన్‌స్పెక్టర్లు నియమించబడినారియు అందు కొన్ని ఎంతమందో కొప్పడానికి పట్టలేదు కొన్నిలక్షలకంటే రాష్ట్రపయ్యగారికి సమాధానముగా పరిశ్రమల మంత్రి హాలహన్వి సీతారామరెడ్డిగారు చెప్పిరి హరిజనులు 15 మంది ఉన్నారనిరి అడవా కొవరైనా ఉన్నారా అని విశ్వనాథంగా రడగగా ఉన్నారని మంత్రిగారనిరి.

చెన్నరాజధానిలో అడ్వకేటుల మొత్తం

మదరాసు, మార్చి 28 మద్రాసు అసెంబ్లీలో నేడు మహమ్మద్ అబ్దుల్ సలాం సాహెబ్ ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ మాధవమీనన్ చెన్నరాజధానిలో వివిధ కోర్టులలో సుమారు 8,600 మంది అడ్వకేటులు ప్రాక్టీసుచేయుచున్నారనియు ఇతర ఈ రాష్ట్రములో ప్రాక్టీసు చేయుచున్న అడ్వకేటుల సంఖ్యను ఇండియా ప్రభుత్వమువారు తెలుపబడినదనియు వ్రాతపూర్వక సమాధానమిచ్చిరి

శింగరాయకొండ కోఆపరేటివు స్టోర్సులో ద్రవ్యాపహరణ

నెల్లూరు జిల్లా శింగరాయకొండ కోఆపరేటివు స్టోర్సులో నగదు దొంగతనము జరిగినట్లు రిపోర్టు చేయబడినది పోయిన మొత్తం రు 11,400లు. ఇందుకు నుంజుమలెస్టోర్సు అధ్యక్షుడు 8 వేల రూపాయలు చెల్లించినారు తతిమా మొత్తం రు 3,400లు కూడా ఇచ్చెదనని చెప్పియున్నాడని శ్రీ వి రాఘవయ్యగారి ప్రశ్నకు స్థానికపాలన మంత్రి వ్రాతపూర్వక సమాధానమిచ్చిరి

ఇదేగాక నెల్లూరు జిల్లాలో మరి అయిదు సహకారసంఘములలో గత రెండు సంవత్సరములలో రు 67,888లు దుర్వినియోగమైనట్లు తెలుసుకొనబడినది ఈ మొత్తం మంజూరవలె రు 1,384లు సూలు వేయబడినదని కూడా సమాధానములో తెలుపబడినది.

బియ్యం దిగుమతి

మదరాసు, మార్చి 27 రష్యానుండి వచ్చిన మదరాసు హార్బరులో 2000టన్ గోధుమలు దిగినవి. 6000 పైచిలుకు టన్నులగోధుమలు కలకత్తాకు పోయినవి అట్లాంటీవానుండి 25న 2500టన్, మదరాసుకు 500 పైమూరికి దిగినవి.

గతవారం బర్మానుండి కొచిను కేవులో దిగిన బియ్యంలో 1665టన్ చెన్నరాష్ట్రానికి చెందును

అవ్వాయిహోమ్ వార్షికోత్సవం

మదరాసు గవర్నరుగారు అడయారులోని అవ్వాయిహోం, అనాథ బాల శరణాలయము 19వ వార్షికోత్సవం అదివారం జరుపుచు, యీ రాష్ట్రమునందు స్త్రీజన సేవయేగాక సాంఘికసేవ, యందు మాన అగ్రగణ్యురాలు డా॥ ముద్దులక్ష్మి రెడ్డిగారిని శాలియాడి, వారు స్థాపించిన యీ శరణాలయము ఆదర్శనీయంగా నందనియు ఆంధ్రు ధీనిని ప్రోత్సాహింపదగుననియు నుడివిరి.

గ్రామవైద్యుల నియామకం

ప్రజారోగ్యము కొపాడుటకు చిన్న చికిత్సలు ఆరు నెలలో నేర్పి గ్రామవైద్యుల నియమించు స్కీమును ప్రభుత్వం వారు త్వరలో అమలు జరిపెదరని, దేశీయ వైద్య పునరుద్ధరణ సంఘ కోశాధ్యక్షుడు నారాయణస్వామి నాయుడుగారు నిన్న ఒక సభలో నుడివిరి.

దేశీయ వైద్యులందరిని రిజిస్టరు చేయుట గూర్చి ఒకసంఘం ప్రభుత్వంవారు చేయదలచిరని గూడా వారు చెప్పిరి

80వ తేది పార్కు గ్రౌండులో అడయారు వసంత విద్యాలయంలో తెలుగు సంవత్సరాది ఉత్సవం శ్రీ బి. గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరుగును. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఉపన్యసించెదరు.

కలకత్తా, మార్చి 27. పొందు చేరి, దేవాంగ, మాదీగ, చంద్రనగరం, కరైకాల్ పట్టణాలకు ఏప్రిల్ 1 నుంచి తపాలాద్వారా పంపే బంగీలకు రవాణా రాశి అను మతులను పోస్టు డైరెక్టరు తపాలాశాఖ ప్రకటించుచున్నది



క్లబ్బులోగాని, పెండ్లి చావిళిలోగాని, ఆఫీసు గదిలోగాని, నాళలోని గదులలోగాని తేలికగా పరుచుటకు, వర్షాలకు, జ్వరములకు, తిరిగేటకు అలంకరించుటకు స్వల్పమైనవెలతో ఎప్పుడైనా కొనుగోలు చేయుచూ ఉండగూడు జరుగుచున్న తివాసీలే అదర్శమైనవి
బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కం. లి.,
మేనేజింగ్ ఏజంట్సు బిర్లా బ్రదర్స్ లిమిటెడ్.
8, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా
డిస్ట్రిబ్యూటర్లు.
మద్రాసు —వి ఎం. రత్నమ్, 88, సైదాపేట్ వీధి
హైదరాబాదు సంస్థానము—పెనిన్సులర్ ప్రొడ్యూస్ కంపెనీ, ఆంధ్రా యిన్ హ్యూరెన్సు బిల్డింగ్సు, కింగ్స్వే, విజయవాడ (పక్కన్)
గుంటూరు నెల్లూరు చిత్తూరుజిల్లాలు మోహరన్ ట్రేడ్ ప్రమోషన్సు గాంధినగర్, విజయవాడ.
విశాఖపట్టణము, గోదావరి, కృష్ణాజిల్లాలు —శ్రీపాద రామయ్య, కాకినాడ

CALTEX
కాల్టెక్సు సర్వత్రా వ్యాపించుచున్నది...


కాల్ టెక్సు
డిస్ట్రిబ్యూటర్సు.
మీకు కావలసింది నూనే అయితే అది కాల్టెక్సు అయి వుండేట్లు చూడండి.
బొంబాయి కాల్టెక్సుహౌస్, బాస్టర్డోబ్రిడ్జి, బాస్టర్డ్ స్క్వేరు, పోస్టు బాక్సు 2736
న్యూఢిల్లీ ప్యారిలాల్ బిల్డింగ్ క్వీన్సువే, పో బా. 39,
కలకత్తా యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, 24 చిత్తరంజన్ డాం
మద్రాసు 16, ఆర్మీనియన్ స్ట్రీట్, పో బా 8
కరాచి పేవ్ డిపార్టుమెంటు, మెకలియోడ్ రోడు.
CALTEX
MARKETING

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Pr.
No 7, Thambu Chetty Street, G T. Madras.